



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 84 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 4 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## దక్షిణ కొరియాలో సంక్షోభం..ఎమర్జెన్సీ ప్రకటన



**దక్షిణ కొరియా :** ఎమర్జెన్సీ మార్షల్ లా అమలులోకి వస్తున్నట్లు దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్-యోల్ ప్రకటించారు. అక్కడ బడ్జెట్ బిల్లుకు సంబంధించి పార్లమెంట్‌లో ఏకాభిప్రాయం రాకపోవడంతో దేశాన్ని కమ్యూనిస్టు శక్తుల నుంచి కాపాడేందుకే ఈ చర్య తీసుకున్నట్లు ఎమర్జెన్సీని అమలు చేశారు. దక్షిణ కొరియాలో, యూన్ నేతృత్వంలోని ప్రభుత్వం మరియు ప్రతిపక్ష పార్టీలు వచ్చే ఏడాది బడ్జెట్‌ను సమర్పించడంపై ఏకాభిప్రాయానికి రాలేదు. దీంతో అక్కడ నిత్యం

మిగతా 2



## బంగ్లాదేశ్ బరితెగింపు

### ఏకు మేకైనట్టే..!!

**ఢాకా :** పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు, గృహ దహనాలు, అఘాయిత్యాలు, ఆకృత్యాలకు అంతు లేకుండా పోతోంది. రోజుల తరబడి ఇవి కొనసాగుతోన్నాయి. భారత్ సహా ఇతర దేశాలు ఒత్తిళ్లు తీసుకొస్తోన్నప్పటికీ

మిగతా 2



# జనవరి నుంచి జనంలోకి

**జగన్ కన్నా ముందే..**
**ప్రజల్లోకి కూటమి.. !**

**కూటమి సర్కారుకు..**
**'కాకినాడ' ప్లస్సా.. మైనస్సా... !**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని.. ప్రభుత్వం గురించి ప్రచారం చేయాలని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు మాసాలు అవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఏం చేశామన్న దానిపై వివరించాలన్నది సీఎం ప్లాన్. ఈ క్రమంలోనే ముందుగా తన పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు నూరిపోస్తున్నారు. ప్రజల మధ్య ఉండాలని చెబుతున్నారు. దీనికి మరో కారణం కూడా ఉంది. వచ్చే నెల నుంచి జగన్ ప్రజల్లోకి వస్తున్నారు. సాధారణంగా ప్రతిపక్ష నాయకుడు ప్రజల్లోకి వస్తే.. ప్రభుత్వానికి సెగ పెరుగుతుంది. ప్రజలు మరిచిపోయి న అంశాలను కూడా ప్రతిపక్షాలు గుర్తు చేస్తాయి. గతంలో చంద్రబాబు కూడా.. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల మధ్యకు వచ్చాకే.. జగన్ సర్కారుకు ఇసుక వేడి తగిలింది. మద్యం పరిస్థితి తెలిసింది. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూడో ఏడాది నుంచే పెంచడంతో చంద్రబాబు సక్సెస్ కావడానికి ప్రజల్లోకి



## పవన్ కల్యాణ్ పగబడితే...?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దగ్గర మొత్తం ఐదు శాఖలున్నాయి. మంత్రివర్గాన్ని రూపొందించగానే ముందుగా పట్టుబట్టి పౌరసరఫరాలశాఖను తీసుకున్నారు. దానికి మంత్రిగా జనసేనలో నెంబర్ టూగా చెలామణి అవుతున్న తన స్నేహితుడు నాదెండ్ల మనోహర్ కు అప్పగించారు. వెంటనే పౌరసరఫరాలశాఖలో అసలు ఏం జరుగుతోంది? ఈ ఐదు సంవత్సరాల్లో ఏం జరిగింది? అనే విషయాలను తెలుసుకోవడంపై ఆయన దృష్టిసారించారు. మొత్తం ఒక స్పష్టత వచ్చిన తర్వాత కాకినాడలో విస్తృత తనిఖీలు చేపట్టారు. అయితే అప్పటికే వైసీపీ ప్రభుత్వానికి విధేయులుగా ఉన్న అధికారులు

మిగతా 2

## షిండే.. అవునన్నా కాదన్నా: మహారాష్ట్ర సీఎం అభ్యర్థి ఫైనల్



**ముంబై :** మహారాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. రోజురోజుకూ అనూహ్య మలుపులు తిరుగుతున్నాయి. కొత్త ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపిక వ్యవహారంలో ఏక్‌నాథ్ షిండే తన మనసు మార్చుకోకపోవడం దీనికి ప్రధాన కారణం. స్వయంగా భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకున్నా ఆయన మెట్టు దిగట్లేదు. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన 145 సీట్ల సంఖ్యా బలం బీజేపీకి లేదు. 149 సీట్లల్లో పోటీ చేసి 132 చోట్ల గెలిచిందీ పార్టీ. షిండే వర్గం శివసేన 81 నియోజకవర్గాల్లో అభ్యర్థులను 1 నిలబెట్టగా 57 మంది గెలుపొందారు. అజిత్ వర్గానికి చెందిన ఎన్సీపీ మొత్తం 59 స్థానాల్లో పోటీ చేయగా 41 సీట్లు

మిగతా 2

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా స్వీప్

### వైసీపీ నేతలతో సజ్జల ..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చోటు చేసుకుంటున్న పరిణామాలపై వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చాలా రోజుల తర్వాత నోరు విప్పారు. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీపీలతో భేటీ అయిన ఆయన.. వారికి దిశానిర్దేశం

మిగతా 2

## సోనియమ్మ రాజ్యంలో ఇందిరమ్మ సంక్షేమం!

### తెలంగాణలో రేవంత్ సర్కార్ తిరుగులేని ఏడాది పాలన.!!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ అడుగులు అప్రతిహతం ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనలో రేవంత్ ప్రభుత్వం అజరామరం ప్రజల మోహం చూడని గత ప్రభుత్వ పాలన నుండి నిత్యం ప్రజలతో మమేకం అయ్యే ప్రజా పాలన వరకూ.. ఏడాది స్వల్ప కాలంలోనే ప్రజాపాలన దిశగా రేవంత్ సర్కార్ బలమైన అడుగులు.. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిన గత ప్రభుత్వం.. గత ప్రభుత్వం చేసిన అప్పుకు 6500కోట్ల మిత్తీ చెల్లిస్తున్న రేవంత్ ప్రభుత్వం.. ఏడాది కాంగ్రెస్ పాలన, సీఎంగా రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలపై ప్రత్యేక కథనం.

నిరాశ నిస్పృహ నుండి ఎగిసిపడే కెరటం దాకా.! తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తికావస్తుంది. పెను సవాళ్లు, సమస్యలను అధిగమించి, బీఆర్ఎస్ అనే మహా వృక్షాన్ని కూకటి వేళ్లతో పెకిలించి, అసాధ్యమనుకున్న గెలుపును సుసాధ్యం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఐనప్పటికీ ఆ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజాధరణ పొందడంలో కాంగ్రెస్ నాయకులు పూర్తి స్థాయిలో విఫలం చెందారు. ఆ

మిగతా 2

## ముద్రగడకు కీలక బాధ్యతలు



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**

సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం క్రమంగా కోలుకుంటోంది. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే మంగళగిరి వంటి కీలక నియోజకవర్గాలకు కొత్త ఇన్‌ఛార్జీలను నియమించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమి.. వన్ నేషన్- వన్ ఎలక్షన్ కాన్సెప్ట్‌ను తెర మీదికి తీసుకొచ్చిన నేపథ్యంలో దేశంలో జమిలి ఎన్నికలు జరగొచ్చంటూ వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా అన్ని అసెంబ్లీలు, లోక్‌సభ నియోజకవర్గాలకు ఎన్నికలు వస్తాయనే ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఇప్పటినుంచే పార్టీని బలోపేతం

మిగతా 2



## కాకినాడ పోర్టుపై సీబీఐ లేదా సీఐడీ దర్యాప్తు?

### షిప్ సంగతీ తేల్చబోతున్న ఏపీ కేబినెట్..!

**అమరావతి, సిటీజన్ టైమ్స్ న్యూస్ :**

ఏపీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన తర్వాత వార్తల్లో నిలిచిన కాకినాడ పోర్టు అక్రమాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే కాకినాడ పోర్టు నుంచి వేల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు వెళ్లిపోతోందని నిర్ధారణకు వచ్చిన ప్రభుత్వం దానికి అడ్డుకట్ట కూడా వేయలేకపోవడాన్ని సీరియస్ గా పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## మరిన్ని అయోధ్యలు!

వారణాసి, మథుర వివాదాలకు ఒక వైపు ఆజ్యం పోస్తున్న బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు, కొత్తగా ఉత్తరప్రదేశ్‌లో సంభాల్, రాజస్థాన్‌లో అజ్మీర్‌లకు తమ విచ్ఛిన్నకర చర్యలను విస్తరించాయి. సంభాల్‌లో 16వ శతాబ్దం మొఘలుల కాలం నాటి షాహీ జామా మసీదులో సర్వేను ముందుకు తెచ్చాయి. అయోధ్య మాదిరిగానే ఇక్కడ కూడా హిందువుల దేవాలయాన్ని కూల్చేసి మసీదు నిర్మించారని నానా యాగీకి దిగాయి. సర్వేపై స్థానిక జిల్లా కోర్టులో పిటిషన్ వేసి తక్షణ ఆదేశాలు తెచ్చారు. కోర్టు ఉత్తర్వులే తడవు యుపి ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు నవంబర్ 19న తొలి విడత మసీదులో సర్వేకు ఉపక్రమించినప్పుడే స్థానికుల నుంచి వ్యతిరేకత ఎదురైంది. రెండవ తడవ సర్వేకి 24 ఆదివారం భారీ ప్రభుత్వ, పోలీస్ పటాలాలతో చెప్పాపెట్టకుండా విరుచుకుపటంతో స్థానికుల్లో ఆందోళన అధికమై ప్రతిఘటనకు దిగగా నిర్దాక్షిణంగా తుపాకులకు పనిచెప్పి ఐదుగురిని పొట్టనబెట్టుకున్నారు. భాష్పవాయువు, లాఠీఛార్జీలు, బాధితులపైనే తప్పుడు కేసులు, మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష ఎంపి, ఎంఎల్‌ఎల నిర్బంధాలు ఇంటర్నెట్ బంద్, పౌరుల కదలికలపై నిషేధాజ్ఞలతో యోగి సర్కారు అత్యంత దుర్మార్గంగా వ్యవహరించింది. మసీదు నిర్వాహకులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా జనవరి 6 వరకు ఎలాంటి సర్వేలు చేపట్టవద్దని ఆదేశించింది. అంతేకాదు, యోగి ప్రభుత్వం, పోలీసులు, అధికారులు తటస్థంగా వ్యవహరించాలని గడ్డి పెట్టింది. దేశంలో కొద్దిపాటి లోకజ్ఞానం కలిగిన ప్రతి ఒక్కరికీ రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా ఎరుకే. దర్గా ఏ ఒక్క మతానికో పరిమితం కాదు. జనులందరూ గౌరవిస్తారు. సూఫీల క్షేత్రాల్లో ప్రాశస్త్యమైనది. సదరు దర్గా 12వ మతగురువు ఖాజామొయినుద్దీన్ చిస్తీ వార్షిక ఉరుసు ఉత్సవానికి చాదర్‌ను పంపినట్లు ప్రధాని మోడీ ఇటీవల ప్రముఖంగా ప్రకటించుకున్నారు. ఆ దర్గాను హిందువుల దేవాలయాన్ని పడేసి కట్టారంటూ సర్వే కోసం కోర్టు నుంచి ఆర్డర్ సంపాదించాయి పరివార్ శక్తులు. దీనిపై మోడీ జోక్యం చేసుకొని సర్వేని ఆపించాలని డజను మంది మాజీ అధికారులు, దౌత్యవేత్తలు లేఖ రాసి రోజులు గడుస్తున్నా ప్రధాని నుంచి ఎలాంటి స్పందన లేదు. భక్తి ఉద్యమం, కరుణ, సామరస్యం లక్ష్యంగా పని చేసిన 12వ శతాబ్దం మతగురువు గుడి కూలగొట్టి దర్గా నిర్మించారనే హిందుత్వ శక్తుల వాదన పనిగట్టుకొని విద్వేషాలు రెచ్చగొట్టే పన్నాగమని మతాలకతీతంగా ప్రజలు సులభంగానే అర్థం చేసుకోగలరు. అయోధ్య వివాదంపై సుప్రీం కోర్టు తుది తీర్పు వచ్చిన సందర్భంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పందిస్తూ అయోధ్య వంటివి దేశంలో ఇంకా చాలా ఉన్నాయని ప్రకటించారు. వారణాసిలో జ్ఞానవాపి, మథురలో షాహీ ఈద్గా, ప్రస్తుత సంభాల్, అజ్మీర్ ఆ కోవలోకే వస్తాయి. పురాతన మసీదుల్లో హిందు దేవాలయాల ఉనికిని కనుగొనేపనిలో సంఘ్ పరివారం పడింది. కింది స్థాయి కోర్టుల్లో పిటిషన్లు వేసి సర్వేలకు అనుమతులు తీసుకొని మత విద్వేష మంటలను ఎగదోస్తోంది. 1991లో తెచ్చిన ప్రార్థనా స్థలాల చట్టం, స్వాతంత్యం నుంచి అన్ని మత ప్రార్థనా స్థలాలపై యథాతథ స్థితి కొనసాగిస్తుంది. ఆ చట్టానికి విరుద్ధంగా కింది కోర్టులు సర్వేలని, మరొకటని ఇష్టానుసారం ఉత్తర్వులిస్తున్నాయి. ఇటువంటి ఉత్తర్వులు రాకుండా సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాల్సి ఉంది. కాగా 2022లో జ్ఞానవాపి కేసు విచారణ సందర్భంగా అప్పటి సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ 'మత పరమైన స్వభావాన్ని నిర్ధారించడం నిషేధించబడదు' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కందిరీగల తుట్టెను కదిపారు. ఈ వ్యాఖ్యలు మత ఉద్రిక్తతలు రగిల్చే ఎజెండాతో పని చేస్తున్న హిందుత్వ శక్తులకు ఉత్ప్రేరకంగా మారడం ఆందోళనకరం. పదేళ్ల మోడీ జమానాలో మన లౌకిక వారసత్వం, నాగరికతపై దాడి తీవ్రమైంది. చివరికి రాజ్యాంగానికే హాని తలపెట్టాయి. కేంద్రంలో మోడీ సర్కారు, రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు అటువంటి విచ్ఛిన్నకర దాడులకు అండదండలందించడం అత్యంత ప్రమాదకరం. ప్రజల మధ్య శాంతి సామరస్యం నెలకొనాలంటే, మైనార్టీలకు రక్షణ, భరోసా దక్కాలంటే విద్రోహ శక్తులను ఒంటరిపాటు చేయాలి. ప్రజల ఐక్యతతోనే సాధ్యం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## దక్షిణ కొరియాలో సంక్షోభం

పార్లమెంటు స్తంభించిపోతోంది. కాగా, కమ్యూనిస్టు శక్తుల నుంచి దేశాన్ని రక్షించేందుకు అత్యవసర పరిస్థితిని అమలు చేస్తామని అధ్యక్షుడు యూన్ సుక్ ప్రకటించారు. దేశ ప్రజలను ఉద్దేశించి దక్షిణ కొరియా అధ్యక్షుడు యున్ సుక్-యోల్ మాట్లాడుతూ, "ఉత్తర కొరియాలోని కమ్యూనిస్ట్ శక్తుల బెదిరింపుల నుండి దక్షిణ కొరియాను రక్షించడానికి మరియు వ్యతిరేకతను తొలగించడానికి నేను అత్యవసర యుద్ధ చట్టాన్ని ప్రకటించాను. ఇక్కడి జాతీయ శక్తులు ప్రజల జీవనోపాధిని పట్టించుకోవడం లేదని.. విచారణ నుంచి తమ నాయకుడిని రక్షించడం కోసమే ఇప్పుడు పార్లమెంట్‌ను స్తంభింపజేస్తున్నారని మండిపడ్డారు.

## బంగ్లాదేశ్ బరితెగింపు

దీనికి బ్రేకులు పడట్లేదు. షేక్ హసీనా సారథ్యంలోని ప్రభుత్వం కుప్పకూలినప్పటి నుంచీ బంగ్లాదేశ్‌లో అమానుష ఘటనలు చోటు చేసుకుంటూ వస్తోన్న విషయం తెలిసిందే. ప్రత్యేకించి- హిందువులపై విపరీతంగా దాడులు సాగుతున్నాయి. దోపిడీలు, గృహ దహనాలు నిత్యకృత్యం అయ్యాయి. హిందువులతో పాటు ఇతర మైనారిటీలపై ఇస్లామిక్ మతఛాందసవాదులు విరుచుకుపడుతున్నారు. మహ్మద్ యూనుస్ సారథ్యంలో మధ్యంతర ప్రభుత్వం అక్కడ ఏర్పడినప్పటికీ ఎలాంటి ఫలితమూ ఉండట్లేదు. ఇస్కాన్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణ దాస్‌ను అరెస్ట్ చేయడం దీనికి పరాకాష్ఠగా భావిస్తోన్నారు. తమ దేశ జాతీయ పతాకాన్ని అవమానపరిచారనే కారణంతో ఆయనను అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ పరిణామాలన్నింటిపై ఇటీవలే ఆర్‌ఎస్‌ఎస్ ఘాటుగా స్పందించింది. తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హిందువులు, ఇతర మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపివేయాలని, ఈ దిశగా తక్షణ చర్యలను తీసుకోవాలంటూ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి అప్పీల్ చేసింది. సాధారణ పరిస్థితులు, శాంతియుత వాతావరణం నెలకొనేలా ఇస్లామిక్ గ్రూప్స్‌తో చర్చించాలని కోరింది. అక్కడ జరుగుతోన్న పరిణామాలన్నింటినీ కూడా భారతీయ టెలివిజన్ ఛానళ్లు ఎప్పటికప్పుడు కళ్లకు కట్టినట్టు చూపిస్తోన్నాయి. రాజధాని ఢాకా సహా ఇతర నగరాల్లో హిందువులు, హైందవ ఆలయాలు, గుళ్లు- గోపురాలపై సాగుతున్న దాడులను ప్రపంచం ముందుకు తీసుకొస్తోన్నాయి.

## పవన్ కల్యాణ్ పగబడితే...?

ఉద్యోగులు ఉండటంతో వారి బదిలీలు జరిగాయి.

**ద్వారంపూడి వ్యవహారాలపై పవన్ అధ్యయనం :** ఇవన్నీ జరుగుతున్న సమయంలోనే పవన్ కల్యాణ్ ఒకటికి రెండుసార్లు కాకినాడ పర్యటించి వెళ్లారు. ఉప ముఖ్యమంత్రి కాబట్టి కార్యక్రమాల్లో భాగంగా ఆయన వచ్చివెళ్లారని అందరూ భావించారు. కానీ పవన్ వచ్చిన ఉద్దేశం వేరు. కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కార్యకలాపాలు, వ్యాపార వ్యవహారాలపై కూపీ లాగి అన్ని వివరాలను సేకరించి దగ్గర పెట్టుకున్నారు. కొద్దిరోజుల క్రితమే కాకినాడ జిల్లా కరప మండలంలోని గురజానపల్లిలో ద్వారంపూడికి చెందిన రొయ్యలను శుద్ధి చేసే కంపెనీని ప్రభుత్వం మూసేసింది. తాజాగా ప్రత్తిపాడు మండలం లంపకలోవ దగ్గర ఉన్న వీరభద్ర ఎక్స్ పోర్ట్స్ పేరుతో ఉన్న మరో కంపెనీని కూడా మూసేసింది. నియయ, నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవడంలేదని ఒకటికి రెండుసార్లు ప్రభుత్వం నోటీసులు జారీచేసినప్పటికీ ఈ కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అంతే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

**ప్రతిజ్ఞ చేసిన పవన్ కల్యాణ్ :** ఈ సంఘటనలు జరగడానికి ముందు, ఎన్నికలు జరగడానికి ముందు పవన్ కల్యాణ్ కాకినాడలో వారాహి యాత్రను నిర్వహించారు. ఆ సందర్భంగా ద్వారంపూడిపై పవన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నీ అన్యాయాలను, అక్రమాలను, అవినీతిని వెలికితీసి నడిరోడ్డుపై నిలబెట్టకపోతే నాపేరు పవన్ కల్యాణ్ కాదు అని ప్రతిజ్ఞ చేశారు. అయితే ద్వారంపూడి స్పందించి ముందు నువ్వు గెలిచి చూపించు అంటూ సెటైర్ వేశారు. తర్వాత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పార్టీ జనసేన 100 శాతం విజయాలను నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పోటీచేసిన 21 స్థానాల్లోను గెలుపొందింది.

**తన గొయ్యి తానే తవ్వుకున్న ద్వారంపూడి :** ఆ తర్వాత ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి చెందిన వ్యాపారాలన్నీ బద్ధలవుతున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లోని బియ్యం మిల్లుల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో వెయ్యికిపైగా కేసులు నమోదయ్యాయి. కాకినాడు పోర్టు ప్రయివేటు పోర్టు కావడంతో ఇక్కడి నుంచి యథేచ్ఛగా గత ఐదు సంవత్సరాల్లో రేషన్ బియ్యం ఎగుమతులు అక్రమంగాజరిగాయి. ప్రస్తుతం వాటిపై కొరడా ఝుళిపించారు. స్టెల్లా నౌకలో అక్రమంగా ఎగుమతి అవుతున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. నౌకపై కేసు నమోదు చేయబోతున్నారు. అయితే ఇవేవీ ఆషామాషీగా జరగలేదు. కొంతకాలంగా పవన్ కల్యాణ్ ద్వారంపూడికి చెందిన వ్యాపారాలు, అక్రమాలు, ఐదేళ్లలో చేసిన పనులపై పూర్తిగా అధ్యయనం చేశారు. వాటిని ఆధారంగా చేసుకొని పక్కాగా రంగంలోకి దిగారు. పవన్ కల్యాణ్ అంటే చాలా తేలికగా తీసుకున్నారని, ఆయన్ను రెచ్చగొట్టి తన గొయ్యిని తాను తవ్వుకునేలా ద్వారంపూడి చేసుకున్నారనే వ్యాఖ్యలు వినపడుతున్నాయి.

## మహారాష్ట్ర సీఎం అభ్యర్థి ఫైనల్

ఈ పార్టీ ఖాతాలో పడ్డాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే మిత్రపార్టీల మద్దతు తప్పనసరి కావడంతో ముఖ్యమంత్రి పదవి కోసం శివసేన భీష్మించింది. షిండేకు మరోసారి అవకాశం ఇవ్వాలని లేదా కనీసం 50:50 పవర్ షేర్ ఫార్ములాను అయినా అంగీకరించాలని ప్రతిపాదిస్తోంది. అవేవీ వాస్తవ రూపాన్ని దాల్చట్లేదు. ఇప్పటివరకు షిండే శివసేన పెట్టిన ఏ ఒక్క డిమాండ్‌కు కూడా బీజేపీ పెద్దలు తల ఊపలేదు.

## ఇందిరమ్మ సంక్షేమం!

తర్వాత రేవంత్ రెడ్డి పీసిసి పగ్గాలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి జవసత్తువలు అందాయి. నిరాశ నిస్పృహలో ఉన్న పార్టీలో ఆశలను చిగురింపజేసారు రేవంత్ రెడ్డి. పార్టీ నాయకుల్లో, కార్యకర్తల్లో, శ్రేణుల్లో ఓ భరోసాను కల్పించగలిగారు. ఎన్నికల నగరా మోగిన తర్వాత రేవంత్ మరింత దూకుడు పెంచారు. తెలంగాణలో అనేక బహిరంగ సభలు నిర్వహిస్తూ రాష్ట్రం ఏ విధమైన దోపిడీకి గురైంది, ప్రజలు ఏవిధంగా మోసానికి గురవుతున్నారు అనే అంశాలను తెలంగాణ ప్రజలకు చెప్పే ప్రయత్నం చేసారు రేవంత్ రెడ్డి. తెలంగాణలో సీఎంగా కేసీఆర్ ఎలాంటి అవినీతి కార్యక్రమాలు చేస్తున్నారు, అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేటీఆర్, హరీష్ రావు ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డారనే అంశాలను ప్రతి బహిరంగ సభలో రేవంత్ తెలంగాణ ప్రజలకు చెప్పే ప్రయత్నం చేసారు. కేసీఆర్ ను ఎదుర్కొనే సత్తా రేవంత్ రెడ్డికి ఉందనే అభిప్రాయాన్ని తెలంగాణ ప్రజానీకంలో కలిగించడంలో రేవంత్ పూర్తి స్థాయిలో విజయం సాధించారు. ఇంద్రవెల్లి సభ మొదలుకొని మహబూనగర్ బహిరంగ సభ వరకూ రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు నీరాజనాలు పలికారు. ప్రధానంగా గజ్వేల్ రైతు భరోసా సభలో కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జనాలు కేరింతలు కొట్టారు. ప్రతి సభలో కేసీఆర్ మీద అణుబాంబులా రెచ్చిపోయిన రేవంత్ రెడ్డి ఆత్మ విశ్వాసానికి తెలంగాణ ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. దీంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఊహించని విజయాన్ని అందిచారు తెలంగాణ ప్రజలు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతిభవన్ ఇనుపకంచెను తొలగించి, ప్రగతిభవన్ పేరును జ్యోతీరావుపూలే ప్రజాభవన్ గా మార్చడంతో సీఎం ఎంత సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటారో, ఎంత డైనమిక్ గా పరిపాలన అందిస్తారో తెలంగాణ ప్రజానికానికి చెప్పకనే చెప్పినట్టయ్యింది. ప్రజాభవన్ లో ప్రజావాణి నిర్వహించిన సీఎంకు ఎంత గొప్ప మనసుందో, ఆ మనసువెనక ఎంత మానవత్వం ఉందో అనే చర్చ కూడా చోటుచేసుకుంది. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను జవాబుదారీ తనంతో పరిష్కరించే విధంగా అధికారులను మోటివేట్ చేయడంలో సీఎం విజయం సాధించారు. అందుకే ప్రజావాణి కార్యక్రమం ఇప్పటికి కూడా అప్రతిహతంగా ముందుకు వెళ్తోంది. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల ప్రకటన కూడా కాంగ్రెస్ పార్టీకి బాగా కలిసొచ్చింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకం కింద 10లక్షల వరకు ఆరోగ్య భీమా, ఉచిత గ్యాస్, 200వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఉద్యోగావకాశాల కల్పన, ధరణి పోర్టల్ రద్దు వంటి కార్యక్రమాలు తెలంగాణలో అద్భుత ఫలితాలనిచ్చాయి. బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న లక్షలాది మంది మహిళలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశంసలతో ముంచెత్తడం సీఎం రేవంత్ రెడ్డి పనితీరుకు అద్దం పడుతున్నట్లు చర్చ జరుగుతోంది. సహజంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమపథకాల రూపకల్పన ఏ ఇతర పార్టీలకు కూడా సాధ్యం కాదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను ప్రవేశపెట్టడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యపడుతుందని పథకాల లబ్దిదారులు చర్చించుకుంటున్నట్టు తెలుస్తోంది. రైతు సంక్షేమ ప్రభుత్వానికి ఇంతకన్నా నిదర్శనం ఏంకావాలి.? ప్రజా ప్రభుత్వం రైతు రాజ్యంలో ప్రజా సంక్షేమం కోసం కట్టుబడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారి కోసం విడుదల చేసిన నిధుల వివరాలు ఒకసారి చూస్తే రాష్ట్ర రైతాంగం పట్ల ప్రభుత్వం అంకితభావం అవగతమవుతుంది.

## కీలక బాధ్యతలు

చేయడంపై వైఎస్ జగన్ దృష్టి సారించారు. ఈ క్రమంలో రీజినల్ కోఆర్డినేటర్లను అపాయింట్ చేశారు. పార్టీ సీనియర్ నేతలకు ఆ బాధ్యతలను అప్పగించారు. భారీగా మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికలకు ముందు ఈ హోదాలో పని చేసిన వాళ్లలో కొందరిని కొనసాగించినప్పటికీ- వాళ్లు పర్యవేక్షించిన ప్రాంతాలు మారాయి. కీలకమైన ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్‌గా ఎంపీ విజయసాయి రెడ్డి నియమితడైన విషయం తెలిసిందే. వైవీ సుబ్బారెడ్డికి ఉమ్మడి చిత్తూరు, గుంటూరు జిల్లాల సమన్వయ బాధ్యతలు దక్కాయి. ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్‌గా మాజీ మంత్రి, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అపాయింట్ అయ్యారు. మాజీ మంత్రి, పుంగనూరు శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఉమ్మడి కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ బాధ్యతలు లభించాయి. ఈ రెండు ఉమ్మడి జిల్లాలు కూడా వైఎస్ఆర్సీపీ కంచుకోటగా ఉంటూ వచ్చాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్నది. వైసీపీలో ఈ మార్పులు చేర్పులు కొనసాగుతోన్నాయి. తాజాగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా ముద్రగడ పద్మనాభం కుమారుడు ముద్రగడ గిరి నియమితులయ్యారు. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మొన్నటి ఎన్నికల్లో ప్రత్తిపాడులో ఓటమి చవి చూసింది వైఎస్ఆర్సీపీ. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వరుపుల సుబ్బారావు తన సమీప ప్రత్యర్థి, టీడీపీకి చెందిన వరుపుల సత్యప్రభ చేతిలో 38 వేలకు పైగా ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. టీడీపీకి కంచుకోట ఈ నియోజకవర్గం. ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఇక్కడ ఆరుసార్లు పసుపు జెండా ఎగిరింది. వైసీపీ రెండుసార్లు ఇక్కడ గెలవగలిగింది.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా స్వీప్

చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక ఎవరూ చేయని సంక్షేమ యజ్ఞం వైఎస్ జగన్ చేశారు, కానీ 2024 ఎన్నికలు మనకు రకరకాల అనుభవాలను మిగిల్చాయని సజ్జల గుర్తుచేశారు. వైసీపీ అందరికీ అందుబాటులో ఉండే పార్టీ అని, పార్టీలోని నలుగురు కూర్చుని తీర్మానం చేసుకుని దాన్ని అమలు చేసే పార్టీ కాదని ఎంపీపీలకు సజ్జల తెలిపారు. అభిమానులతో నడిచే పార్టీ ఇది, అందరి అభిప్రాయాలను తీసుకుని నడిచే పార్టీ ఇది అన్నారు. అందరిలోనూ తిరిగి పార్టీని అధికారంలోకి తేవాలన్న కసి ఉందన్నారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేసినా ఓడిపోవటానికి కారణమేంటనే చర్చ పార్టీలో ఉందని సజ్జల తెలిపారు. వైఎస్సార్‌సీపీని లేకుండా చేయాలని చంద్రబాబు కుట్రలు పన్నారని, ప్రతిపక్షం లేకుండా చేయాలని ఆయన అనుకుంటున్నారని సజ్జల మండిపడ్డారు. ఐదారు నెలలుగా అందుకు ఆయన ఏం చేస్తున్నారో చూస్తున్నామన్నారు. అందరూ గట్టిగా నిలబడాల్సిన సమయం వచ్చిందన్నారు.

2019 తర్వాత చంద్రబాబు రెండు మూడేళ్లపాటు అసలు కనపడలేదని, ఆ తర్వాత కూడా రకరకాల రాజకీయాలు చేస్తూ వచ్చారని, కానీ తాము మాత్రం ఎప్పుడూ జనంలోనే ఉన్నామని సజ్జల గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ శక్తి పుంజుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. సంక్షేమ పథకాల వలన ప్రజల్లో కూడా చెక్కుచెదరని అభిమానం ఉందని, ప్రజల కోసం మళ్లీ ముందుకు రావాలని సజ్జల పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చాయని, ఎంత సంపాదించుకోవాలో అంత సంపాదించుకోవటానికి దోపిడీలు చేసేస్తున్నారని సజ్జల ఆరోపించారు. 2014-19 మధ్యలో ఉన్నట్లు కొంతైనా మొహమాటం కూడా లేకుండా దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తుంటే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక రోజుకో కొత్త ఇష్యూతో రచ్చ చేస్తున్నారని సీఎం చంద్రబాబుపై సజ్జల విమర్శలు గుప్పించారు. చివరికి తిరుపతి లడ్డూ మీద కూడా రాజకీయం చేశారన్నారు. తమ హయాంలో చేసిన మంచి పనులు ప్రజల్లో ఇంకా ఉన్నాయని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ స్వీప్ చేసే అవకాశం ఉందని సజ్జల చెప్పుకొచ్చారు.

## సీబీఐ లేదా సీఐడీ దర్యాప్తు?

దక్షిణాఫ్రికాకు చెందిన స్టెల్లా ఎల్ 1 షిప్ లో పట్టుబడ్డ రేషన్ బియ్యం వ్యవహారంలోనూ ఏమీ చేయలేని పరిస్దితి నెలకొంది. సముద్రంలోకి వెళ్లి మరీ రేషన్ బియ్యం ఉన్న స్టెల్లా ఎల్ 1 షిప్ ను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. కాకినాడ పోర్టులో జరుగుతున్న దందాపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే పోర్టు భద్రతపైనా సందేహాలు వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా దీనిపై సీబీఐ లేదా సీఐడీతో విచారణ చేయిస్తామన్నారు. ఇందుకోసం వచ్చే కేబినెట్లోనే నిర్ణయం తీసుకుంటామని తేల్చిచెప్పారు. దీంతో ఇవాళ జరిగే కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు దీనిపై కీలక నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇప్పటికే వైసీపీ హయాంలో కాకినాడ పోర్టును తమకు అనుకూలమైన వ్యక్తులకు కట్టబెట్టారంటూ విమర్శలు చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు విదేశీ షిప్ ను పట్టుకున్నా సీజ్ చేయలేని పరిస్దితుల్లో ఉండటంపై ఆత్మరక్షణలో పడింది. దీంతో కాకినాడ పోర్టులో సాగుతున్న రేషన్ బియ్యం దందాపై సీబీఐ లేదా సీఐడీతో విచారణ చేయించే విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. అలాగే సముద్రంలో పట్టుకున్న విదేశీ షిప్ పై న్యాయపోరాటం చేస్తే తప్ప సీజ్ చేసే పరిస్దితి లేకపోవడంతో కోర్టులో కేసు వేసే అంశంపైనా ఇవాళ కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటారు.

పవన్ డిమాండ్ పై తేల్చేసిన చంద్రబాబు-కేబినెట్లోనే ఫుల్ క్లారిటీ..!

ఏపీ కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు ఓ కీలక సమస్యపై తన అభిప్రాయం చెప్పేశారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లేవనెత్తిన ఈ డిమాండ్ పై చంద్రబాబు మంత్రులకు క్లారిటీ ఇచ్చేశారు. దీంతో ఇకపై అధికారులు పరుగులు పెట్టబోతున్నారు. అయితే పవన్ డిమాండ్లపై చంద్రబాబు స్పందిస్తున్న తీరు మరోమారు రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. పవన్ కు చంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ దీంతో మరోసారి వెల్లడైంది.

ఇంతకీ విషయానికొస్తే.. కాకినాడ పోర్టులో తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. అక్కడ రేషన్ బియ్యం అక్రమ రవాణాను గుర్తించారు. అంతటితో ఆగకుండా కాకినాడ పోర్టులో జరుగుతన్న అక్రమాలు, పోర్టు భద్రత వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల తీరుపైనా మండిపడ్డారు. చివరికి కాకినాడ పోర్టు విషయంలో సీబీఐతో లేదా సీఐడీతో దర్యాప్తు చేయించే అంశంపై కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. అన్నట్లుగానే ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో పవన్ కళ్యాణ్ ఈ విషయాన్ని లేవనెత్తారు. కాకినాడ పోర్టు ద్వారా జరుగుతున్న వేల టన్నుల బియ్యం అక్రమ రవాణాపై తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబుతో చర్చించారు. దీంతో చంద్రబాబు కూడా ఈ వ్యవహారంపై ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కాకినాడ పోర్టులో జరుగుతున్న అరాచకాలపై సీఐడీతో విచారణ చేయిద్దామని పవన్ సహా మంత్రులకు తేల్చిచెప్పేశారు. అంతే కాదు ఏయే అంశాలపై సీఐడీతో దర్యాప్తు చేయిస్తారో కూడా చెప్పేశారు. కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు రవాణా అవుతున్న అక్రమ బియ్యం వ్యవహారంతో పాటు వైసీపీ హయాంలో ఈ పోర్టు యాజమాన్యం చేతులు మారడం, బెదిరింపులు, ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, బియ్యం అక్రమ రవాణా సాగిన తీరు.. ఇలా పలు అంశాలపై సీఐడీతో విచారణ చేయిద్దామని మంత్రులకు చంద్రబాబు తెలిపారు.

## జనవరి నుంచి జనంలోకి

రావడమే కారణం. ఇదే పని ఇప్పుడు జగన్ కేవలం ఆరుమాసాల్లోనే చేస్తున్నారు. జగన్ ప్రజల మధ్యకు వస్తే.. ఖచ్చితంగా సూపర్ సిక్స్‌పై ప్రజలను రెచ్చగొట్టడం ఖాయం. అదేసమయం లో పన్నులు, విద్యుత్ చార్జీల భారం వంటివాటిని కూడా.. ఆయన లేవనెత్తుతారు. ఇది ఒకరకంగా.. కూటమి ఎన్ని చేసినా.. ఒక్కసారి వ్యతిరేకత అంటూ మొదలైతే.. దానిని తగ్గించడం చంద్రబాబుకు కూడా కష్టమే. 2019 ఎన్నికలకు ముందు ఇదే జరిగింది. ఆయన వంగి వంగి దణ్ణాలు పెట్టినా.. ఎవరూ పట్టించుకోలేదు. అందుకే.. జగన్ కంటే ముందుగానే కూటమి ప్రజల్లోకి రావాలనేది చంద్రబాబు మాట. ప్రజల మధ్యకువెళ్లి.. ప్రభుత్వం ఏం చేస్తున్నదీ చెప్పడం ద్వారా.. జగన్ చేసే ప్రచారానికి ముందే.. తమ ప్రొగ్రెస్‌ను ప్రజలకు వివరించాలని చూస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే.. నాయకులకు సమాచారం కూడా ఇచ్చారు. కానీ, ఇప్పటి వరకు.. తమ్ముళ్లు ఆదిశగా ప్లాన్ చేయలేదు. ఈ నెల 15-20 మధ్యలో ప్రజల మధ్యకు కూటమి నేతలు రావాలని చంద్రబాబు చెబుతున్నారు. కానీ, దీనికి పార్టీ నాయకులు సహా .. బీజేపీ నాయకులు కూడా పెద్దగా రియాక్ట్ కాకపోవడం గమనార్హం. దీంతో చంద్రబాబు ఏం చేస్తారో చూడాలి.

కూటమి సర్కారుకు.. 'కాకినాడ' ప్లస్సా.. మైనస్సా... !

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేవనెత్తిన అంశం.. కాకినాడ పోర్టు. ఇక్కడ నుంచి రేషన్ బియ్యం స్మ గ్లింగ్ జోరుగా సాగుతోందని.. పేదలకు ఇచ్చే బియ్యాన్ని పెద్దలు కాజేస్తున్నారని ఆయన చెబుతున్నారు. ఆయనే స్వయంగా పోర్టును సందర్శించి... పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. కట్ చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కాకినాడ పోర్టు విషయంపై సీరియస్‌గా నే ఉందన్న సంకేతాలు ఇచ్చారు. నేరుగా ఈ విషయంపై సీఎం జోక్యం చేసుకున్నారు. ఐపీఎస్ అధికారితో కమిటీని ఏర్పాటు చేస్తున్నారు.

మొత్తంగా కాకినాడ పోర్టులో నిఘాను పెంచడంతోపాటు.. రేషన్ బియ్యం అక్రమాలను అడ్డుకునేందుకు కూడా ప్రయత్నిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఈ పరిణామాలు.. కూటమి పార్టీలకు మేలు చేస్తాయా? కీడు చేస్తాయా? అనేది రాజకీయంగా చర్చకువ స్తోంది. సాధారణంగా రేషన్ బియ్యాన్ని ఇలా స్మగ్లింగ్ చేయడం తప్పే. ఎవరు చేసినా తప్పుబట్టాల్సిందే. కానీ, ఒకే కోణంలో ఈ రేషన్ బియ్యంపై విచారణ.. పరిశీలనలు జరిగే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వ అనుకూల మీడియాల్లో వస్తున్న వార్తలను బట్టి.. వైసీపీ నాయకులను ఈ విషయంలో పూర్తిగా కట్టడి చేసేందుకు సర్కారు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇది సాధ్యమా? కాదా? అన్న విషయాలను పక్కన పెడితే.. ఎంతో కొంత వరకైనా కట్టడి చేయొచ్చు. కానీ, ఇతర నాయకుల మాటేంటి? అనేది ప్రశ్న. పవనే చెప్పినట్టు రేషన్ బియ్యం ఆగడాల వెనుక.. చాలా పెద్ద నెట్ వర్క్ ఉంది. దీనిలో అన్ని పార్టీల నేతల ప్రమేయం కూడా ఉంది. ఇన్నేళ్లలో ఒక్కరంటే ఒక్కరు కూడా... రేషన్ బియ్యంపై కామెంట్లు చేయలేదు. దీనిని బట్టి అసలు సిండికేట్.. అంతా.. పార్టీలకు అతీతంగా నడిచిపోతోంది. కాబట్టి రాజకీ యంగా ఒక పార్టీని మాత్రమే దెబ్బతీయడం అనేది సాధ్యం కాదు. ఇక, పోర్టు కార్యకలాపాలు నిలిచిపోతే.. ప్రత్యక్షంగా 12 వేల మంది.. పరోక్షంగా 50 వేల మంది కుటుంబాలపై ప్రభావం చూపనుంది. మొత్తంగా ఎటు చూసినా.. ప్లస్సుల కంటే .. మైనస్‌గానే ఉంది. పోనీ.. ప్రజలకు ఈ రేషన్ బియ్యం తినాలని కూడా లేదు. సో.. రేషన్ బియ్యాన్ని తీసుకుంటామని ప్రజల్లో కూడా అభిప్రాయం లేదు. దీనిని బట్టి.. కాకినాడ వ్యవహారం పెద్దగా ఫలించడం కష్టమేనని అంటున్నారు పరిశీలకులు.



విశ్వం వాయిస్ న్యూస్ వార్తకు స్పందన

# ముందుకు వచ్చిన దాతలు

**సత్యనారాయణ కుటుంబ సభ్యులకు 27 వేల 500 ఆర్థిక సహాయం**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** నవంబర్ 30 వ తేదీన విశ్వం వాయిస్ న్యూస్‌లో ప్రత్యేక కథనం గా ప్రచురింపబడిన తప్పిపోయిన తండ్రి కోసం వెతుకులాడుతూ ప్రమాద బారిన పడ్డ యువకుడు అనే కథనానికి స్పందించి బాధితుడి కుటుంబానికి ధైర్యం చెబుతూ ఆయన సోదరి ఈగలపాటి వెంకటలక్ష్మికి సోమవారం 27 వేల 500 రూపాయలను సహాయం గా అందజేశారు. మండల కేంద్రమైన రాయవరం గ్రామానికి చెందిన యామాలవలస సత్యనారాయణ గతనెల 24న మోటారు సైకిల్ అదుపుతప్పి పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి వైద్య సహాయం నిమిత్తం రాయవరం గ్రామానికి చెందిన దుర్గాపు వెంకన్నబాబు అతని స్నేహితులు కలిసి సేకరించిన నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో పెదపాటి శాంతరాజు, విశ్వం వాయిస్ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ ఖండవిల్లి సునీల్ కుమార్, కేదార్ శెట్టి నాగరాజు, మామిడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు, బాధితుడి కుటుంబానికి తమ వంతు సహాయం చేసామని బాధితుని ఆర్థిక పరిస్థితిని గమనించి మిగతా వారంతా తోచినంత సహకారం అందించి ఆ కుటుంబానికి అండగా నిలబడాలని కోరారు.


విశ్వం వాయిస్

తప్పిపోయిన తండ్రి కోసం వెదుకులాడుతూ

ప్రమాదానికి గురైన యువకుడు

తీవ్రంగా గాయపడిన యువకుడు
20 గంటలు శ్రమించి ఆపరేషన్ సక్సెస్ చేసిన డాక్టర్స్

రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ : ఇంటినుండి బయటకు వెళ్ళిన తండ్రి రెండు నెలలు అయినా ఇంటికి రాకపోయేసరికి వెదికే ప్రయత్నం లో మండల కేంద్రమైన రాయవరం గ్రామానికి చెందిన యువకుడు యమాలవలస సత్యనారాయణ అలియాస్ సత్తిబాబు బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో నవంబర్ 24 వ తేదీన మోటార్ సైకిల్ అదుపు తప్పి ప్రమాదానికి గురయ్యాడు.ఈ ప్రమాదంలో తమ అతని ముఖం భాగమంతా తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండడంతో హుటాహుటిన కాకినాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం ప్రారంభించారు.కుటుంబ సభ్యులను వివరాలు కోరగా ప్రమాదంలో సత్యనారాయణ తలకు చాలా తీవ్ర గాయాలు అయ్యాయని ముఖ భాగం ఎముకలు నుజ్జునుజ్జైపోయాయని ముఖం పైన శరీరం విడిపోయి వేలాడిందని,దవడ ఎముకలు విరిగి పోయి పళ్ళు మొత్తం ఊడిపోయాయని,ఛాతి భాగం కుడివైపు,ఎడమ వైపు లో రెండు ఎముకలు విరిగిపోయాయి.దీని కోసం ఇప్పటి వరకూ వైద్యులు నాలుగు ఆపరేషన్ చేసారని ముఖం భాగంలో ఆపరేషన్ కోసం సుమారుగా 20 గంటలు శ్రమించి ఆపరేషన్ చేసారని ఈ వైద్యం నిమిత్తం ఇప్పటి వరకూ సుమారుగా 6 లక్షల రూపాయలు ఖర్చయ్యాయని తమ ఆర్థిక స్తోమత అంతంత మాత్రమేనని అప్పుచేసి వైద్యం చేపిస్తున్నామని దాతలు సహకరిస్తున్నారని,ఇంకా ఎంత ఖర్చు అవుతుందో తెలియడం లేదని,తమ కుటుంబాన్ని పోషించేవాడు ఇలా ఆసుపత్రి పాలు కావడం వలన ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో కుటుంబం. మా పరిస్థితి అర్థం చేసుకొని దాతలు సహకరించాలని కోరుతున్నారు.

క్షతగాత్రుడు సత్తిబాబు ఎక్స్ రే

PhonePe
ACCEPTED HERE
Scan & Pay Using PhonePe App
******8999

ఫోన్ పే స్కానర్
(దాతలు సహాయం చేయదలచినవారు)

30 Nov 2024
https://epaper.viswamvoice.com/clip/24376 (www.viswamvoice.com)

ఘనంగా కార్మిక రత్న

# కామేశ్వరరావు వర్ధంతి



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో ఎలక్ట్రికల్ డివిజన్ ఆఫీస్ వద్ద అమరజీవి కార్మిక రత్న ఎస్ .ఏ . ఎస్ .కామేశ్వరరావు 51వ వర్ధంతి కార్యక్రమం ఎం.సిఎచ్ .ఎస్.ఎస్ కుమార్ బాబు అధ్యక్షత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు, 327 యూనియన్ కంపెనీ కార్యదర్శి పి .ఎస్.ఎస్ వెంకటేశ్వరరావు, రామచంద్రపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మురళి కృష్ణ,మండపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిఎచ్. శ్రీధర్, డివిజన్ ఆఫీస్ జెఏఓ శ్రీనివాస్,ఈఆర్ఓ రామచంద్రపురం జెఏ ఓ అరుణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ టెక్నీకల్ డివిజన్ ఆఫీస్ ఎస్.కె నజీర్ ఖాన్, అసిస్టెంట్ ఇంజనీర్ రామచంద్రపురం ఎం. వి.రమణ అసిస్టెంట్ ఇంజనీర్ రాయవరం ఎస్.శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ మూని గుంటూరి సత్యనా రాయణ, కుట్టే.వెంకటేశ్వరరావు, పెంకే.గోపినాథ్ అబ్బులు, కందుల సత్యనా రాయణ, డివిజన్ సెక్రటరీ వి .యు .రాజ్ కుమార్ డివిజన్ ట్రెజరర్ పెంకే. వెంకట రమణ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు పిల్లీ.ప్రసాద్, కార్యదర్శి వి.అప్పారావు, మండపేట జేఈ వేంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు కార్మిక సోదర సోదరిమనులు ఈ కార్యక్రమంలో అత్యధికముగా పాల్గొన్నారు.

మొక్కలు నాటడం ద్వారా ఆరోగ్యవంతమైన

# జీవితాన్ని పొందవచ్చు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ విజయబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డు నందు వీధి, నంది విగ్రహం దగ్గర నుండి మెయిన్ రోడ్ వరకు రిటైర్డ్ తాసిల్దార్ కర్రోతు సత్యనారాయణ గారి ఆర్థిక సహకారంతో 25 మొక్కలను సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నాటారు. ప్రతి మొక్కకు ఐరన్ సెక్యూరిటీ గార్డ్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ విజయబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాల్లో మొక్కలు నాటడంతో పాటు అవి పెరిగి పెద్ద అయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో సంఘం ఉపాధ్యక్షులు అనుసూరి నాగేశ్వరరావు, కార్యదర్శి గోళ్ల నాగేశ్వరరావు, కోశాధికారి కోట శ్రీనివాస చక్రవర్తి, జాయింట్ సెక్రెటరీ తిరగట్టి సత్యనారాయణ, రౌతు సహదేవుడు, చిదంబరం, నిత్యానందం, పెచ్చెట్టి కృష్ణ ,నూతన సభ్యులు వెల్లంపల్లి రాజా, తాళ్లూరు గొల్లాజి తదితరులు ఉన్నారు.

లైన్స్ గుణం

# రామకృష్ణకు అవార్డు



**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా కాకినాడ పట్టణ టౌన్ హాల్ నందు ఇంటర్నేషనల్ లైవ్ క్లబ్ ఆధ్వర్యంలో డైరెక్టర్ విజయకుమార్ రాజ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ డైరెక్టర్ ఫేస్ టు ఫేస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లైన్ విజయకుమార్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబేద్కర్ కోసం జిల్లా రామచంద్రపురం పట్టణానికి చెందిన లైన్స్ గుణం రామకృష్ణ కు లైన్స్ డైరెక్టర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు అవార్డు గ్రహీత కు పలువురు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ కొండపల్లి తేజ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కనకాల రాజా

# పుట్టినరోజు వేడుకలు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దిరాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ బోర్డు మాజీ కార్యదర్శి,శ్రీదేవి తోపుడు బండ్ల, పండ్ల వర్తక సంఘం అధ్యక్షులు, కెఆర్ ఫ్రూట్స్ అండ్ జ్యూస్, కెఆర్ బిర్యాని అధినేత కనకాల రాజా పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఆయన స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు. కనకాల రాజా మిత్రబృందం, అభిమానులు,శ్రీదేవి తోపుడు బండ్ల, పండ్ల వర్తక సంఘం సభ్యులు రాజా నివాసానికి చేరుకుని ఆయనకు పూలబొకేలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల మధ్య రాజా కేక్ కట్‌చేశారు. అల్పాహారం,స్వీట్లు అందజేశారు.తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ది రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ వలవల చిన్ని, మెయిన్ రోడ్డు చిన్న వర్తకుల సంఘం అధ్యక్షులు అడపా రాజు, శ్రీదేవి తోపుడు బండ్ల పండ్ల వర్తక సంఘం ఉపాధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు,బస్సా అప్పారావు, కార్యదర్శి మండల శ్రీనివాసరావు, కోశాధికారి వాడపల్లి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు పేకేటి త్రిమూర్తులు, బోణం తాతారావు, కుచ్చు శ్రీను(నంద),కుచ్చు శ్రీను(తాత్రడ), గౌరవ కార్యదర్శి బోణం సూరిబాబు, సహాయ కోశాధికారి నర్మాల బాబి,ఈస్ట్ వెస్ట్ ఫిలిమ్ ప్రొడక్షన్ మేనేజర్ కొత్తపల్లి మురళీకృష్ణ, కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పల్నాటి శ్రీనివాసరావు (కాపు), శ్యామ్ అపు, బుజ్జి, రాజు, బాబు, పి గణేష్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ చార్జీల పెంపుతో ఎస్సీ,ఎస్టీ ప్రజల నడ్డి విరిచిన

# కూటమి ప్రభుత్వం

**బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ అని ఉదర కొట్టిన చంద్రబాబు**

**ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం**

**సంపద సృష్టించడం అంటే విద్యుత్ చార్జీలు, నిత్యవసర వస్తువుల ధరలు పెంచండమా**

**కూటమి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన : ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్**



**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు పెంచమని "బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ" అని పదేపదే ఊదరగొట్టిన చంద్రబాబు నాయుడు తీరా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల నడ్డి విరుస్తూ విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలను మోసం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించారని, ఈ ప్రభుత్వం గత ప్రభుత్వము చేసిన ఉచిత విద్యుత్ పథకాన్ని ఎత్తివేసి ఎస్సీ ఎస్టీ కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు చేస్తున్నారని తెలియజేశారు.అంతేకాకుండా గతంలో చెల్లించని బకాయిలు కూడా కట్టమని బలవంతం చేయటం దుర్మార్గమని, గత ప్రభుత్వంలో 15,29,017 ఎస్సీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా 2361.95 కోట్ల రూపాయలు,4,57,586 ఎస్టీ కుటుంబాలకు 483. 95 కోట్ల రూపాయలు లబ్ధి పొందడం జరిగిందని, ఇప్పుడు ఈ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు తీవ్రంగా ఇబ్బంది పడే పరిస్థితి ఉందని, తక్షణమే ఈ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.గడచిన ఆరు నెలల్లో వరుసగా రెండు సార్లు ట్రూప్ ఛార్జీల పేరిట రూ.15,485.36 కోట్ల భారం ప్రజలపై మోపి, ఆంధ్ర ప్రజలను మోసం చేశారని తెలియజేశారు. సంపదను సృష్టించడం అంటే విద్యుత్ చార్జీలు,నిత్యవసర వస్తువుల ధరలు పెంచడమేనా అని ఎద్దేవా చేశారు. అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూడా నిలబెట్టుకోవాలని డిమాండ్ ఆయన చేశారు.

దివ్యాంగులు మొక్కవోని ఆత్మస్థైర్యంతో

# ముందుకు సాగాలి

**దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ**

**మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం**




**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** మొక్కవోని ఆత్మస్థైర్యం, సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు ముందుకు సాగిపోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం రామచంద్రపురంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ శుభకాంక్షలు తెలియజేసారు.నేటి ఆధునిక సమాజంలో అన్ని రంగాల్లోనూ దివ్యాంగులు పోటీ పడుతూ ఎన్నో విజయాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.దైనందిన జీవితంలో ఎక్కడా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా జీవితంలో ముందుకు సాగడం శుభ పరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దివ్యాంగులకు ఇచ్చే 3 వేల పింఛను రెట్టింపు చేసి 6 వేల రూపాయలు పెంచి ఇస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వం,మంత్రి సుభాష్ సానుకూల దృక్పథంతో ఉన్నారని అన్నారు.ఈ సందర్భంగా తమకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని పలువురు దివ్యాంగులు కోరిన నేపథ్యంలో వాసంశెట్టి సత్యం స్పందిస్తూ వారి కోరిక మేరకు వచ్చే ఏడాది నాటికి దివ్యాంగుల కోసం ఒక కమ్యూనిటీ హాల్ ను నిర్మించి అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి భూమి సేకరిస్తామని, ఆలస్యం అయ్యే నేపద్యంలో తన సొంత నిధులతోనైనా కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. దివ్యాంగులకు నిత్యం అందుబాటులో ఉంటూ తాను,మంత్రి సుభాష్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని దివ్యాంగులకు త్వరలోనే ఉపకరణములు మంజూరు చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. అలాగే దివ్యాంగులకు ప్రభుత్వపరంగా రావలసిన అన్ని రాయితీలు అందేం దుకు కృషి చేస్తామన్నారు. ఇటీవలే రామచంద్రపురం, మండపేట నియోజవర్గం పరిధిలో ఉన్న దివ్యాంగులను గుర్తించి ఉపకరణాలు ఇచ్చే సమావేశం నిర్వహించినట్టు గుర్తు చేశారు.దివ్యాంగుల పట్ల మంత్రి సుభాష్ కు అమితమైన ప్రేమ, అభిమానం ఉందని, మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తాము ముందుండి సహాయ,సహకారాలు అందిస్తానని వాసంశెట్టి సత్యం హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం ను దివ్యాంగులు ఘనంగా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమలో అధిక సంఖ్యలో వికలాంగులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రతిభ విద్యాలయలో తల్లిదండ్రుల సమావేశం



**ఏలేశ్వరం .విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ సర్వతో ముఖాభివృద్ధికి ఉత్తమమైన వాటిని మీ బిడ్డకు ఇవ్వడం కోసం, మేము లీడ్ సిస్టం ద్వారా అంతర్జాతీయ స్థాయి ప్రతి విద్యార్థికి జీవితంలో విజయం సాధించేందుకు ఐదు స్కిల్స్ తో అవకాశం కల్పిస్తూ,లీడ్ సిస్టంతో విద్యార్థులు,ఉపాధ్యాయు లు సదుపాయాలు పొందుటకు,వారి పురోగతిని గుర్తించి తెలుసుకోవడానికి లీడ్ స్టూడెంట్ ఆప్ యాక్సిస్ లభించడం కోసం ముఖ్యంగా లీడ్ మాస్టర్ క్లాస్ మరియు ఛాంపియన్ షిప్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అవకాశం కల్పించి అభ్యాస ప్రయాణాన్ని ఆరంభించి జీవితంలో ఎలా విజయం సాధించగలరో తెలుసుకోవడం కోసం అంతర్జాతీయ ప్రామాణిక విద్య కోసం విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులో ఉంటున్నామని,ఈ సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు స్పందిస్తూ మా బిడ్డలకు ఉత్తమమైన వాటిని ఇవ్వండి అంతర్జాతీయ ప్రామాణిక విద్య అందిస్తున్నారని మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎంపిపి రాష్ట్ర స్థాయి కమిటీలో

## అంబటి భవాని స్థానం

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయిలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా రామచంద్రపురం ఎంపీపీ అంబటి భవానికి స్థానం కల్పించిన వైఎస్ జగన్‌మోహనరెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నియోజక వర్గ ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్, ఎమ్మెల్సీ అప్పి రెడ్డి మరియు పంచాయతీ రాజ్ శాఖ విభాగ కన్వీనర్ వెన్నపూస రవీంద్రరెడ్డి మరియు కమిటి సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.



## ఉపాధి పనులు వేగవంతం చేయాలి

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మండలం పరిధిలో చొప్పెల్ల గ్రామాల్లో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను టిడిపి మండల అధ్యక్షులు మేర్ల గోపాల స్వామి పరిశీలించారు. చొప్పెల్ల లో జరుగుతున్న ఇరిగేషన్ పంట కాలువ గట్టు పనులు పరిశీలించారు. అనంతరం ఈసందర్భంగా మెర్ల గోపాలస్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఉపాధి కూలీలు కు సమయానికి వేతనాలు చెల్లించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ సత్యనారాయణ గ్రామ రైతుల తదితరులు పాల్గొన్నారు.


4



బుధవారం 4/డిసెంబర్/2024
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో

## పేపకాయల రాజు...?

**డిసెంబర్ 3 నుండి 8 వరకు క్లాస్ మేట్స్‌తో, రాజకీయ వర్గీయులతో సమావేశాలు**



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** 2025వ సంవత్సరం జనవరి లేదా ఫిబ్రవరి నెలలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా నిరుద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తల ఉమ్మడి అభ్యర్థిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ పరిధిలోని పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన విద్యావేత్త, కళాశాల అధ్యాపకుడు పేపకాయల రాజు పోటీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పేపకాయల రాజు ఎం.యస్.సి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో, బి.ఎడ్ ఉస్మానియా యూనివర్సిటీలో, ఎం.ఏ తెలుగు లిటరేచర్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో, బి.ఏ ఇంగ్లీష్ లిటరేచర్ ఆంధ్ర యూనివర్సిటీలో, బి.ఏ జర్నలిజం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా పూర్తి చేశారు. డిసెంబర్ 3న అల్లూరి సీతారామరాజు, 4న పశ్చిమ గోదావరి, 5న ఏలూరు, 6న తూర్పుగోదావరి, 7న కాకినాడ, 8న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో తన క్లాస్ మేట్స్ (సహ విద్యార్థులు) సమన్వయంతో పట్టభద్రుల సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికలలో పోటీకై తగు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఎన్నికలలో పోటీ చేస్తే అన్ని రకాల ప్రచారాలతో పాటు ప్రవాస భారతీయులైన 11 మంది సాఫ్ట్ వేర్ ఇంజినీర్ల సహకారంతో మొట్ట మొదటిసారిగా సరి కొత్త ప్రచారాన్ని రూపొందించబోతున్నట్లు సమాచారం.

## అయినవల్లి సహకార సంఘాల ద్వారా రైతులకు బరకాల సరఫరా

**కొత్తపేట, ఆయనవల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** 14,40,000 రూపాయల విలువ గల 800 బరకాలను 65 సహకార సంఘాలకు అందించారు అవసరమైన రైతులు బరకాలను వినియోగించుకుని అవసరం తీరిన తర్వాత తిరిగి సహకార సంఘాలకు ఇచ్చేట్లుగా ఏర్పాట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అన్నారు సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు బారకాలు సరఫరా చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. అయినవిల్లి మండలం,సిరిపల్లి రైతు సేవా కేంద్రంలో నలుగురు రైతులకు జాయింట్ కలెక్టర్ బరకాలు సరఫరా చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను వర్షాల మూలంగా కోల్పోకుండా కాపాడుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు సహకార సంఘాల ద్వారా జిల్లావ్యాప్తంగా బరకాలు అందిస్తున్నామన్నారు. అవసరమైన రైతులు పీఏసీయస్ ల ద్వారా బరకాలు తీసుకుని




ఉపయోగించుకుని అవసరం తీరిన తర్వాత తిరిగి సహకార సంఘాలకు ఇచ్చేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 151 పిఎసిఎస్ ల పరిధిలో 221 క్లస్టర్లలో ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.అకాల వర్షాలు కారణంగా పండించిన దాన్యం తడవకుండా కాపాడుకోవడానికి 65 పిఎసియస్ లకు 14 లక్షల 40 వేల రూపాయల విలువ గల 800 బరకాలను కొనుగోలు చేసి అందించడం జరిగిందన్నారు. సంబంధిత పిఎసిఎస్ పరిధిలో అవసరమైన రైతులకు ఆర్ఎస్కే కేంద్రాలలో పరకాల సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ముమ్మిడివరం అమలాపురం కోపరేటివ్ సబ్ డివిజన్లో 300 బరకాలు, రాజోలు సబ్ డివిజన్లో 100 బరకాలు, కొత్తపేట సబ్ డివిజన్లో 188, ఆలమూరు సబ్ డివిజన్లో 119, రామచంద్రపురం సబ్ డివిజన్లో 93 బరకాలను పిఎసిఎస్ లకు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రథమంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే రైతులకు బరకాలు అందించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా సహకార అధికారి యస్ మురళి కృష్ణ, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన ఆలమూరు భవిత సెంటర్‌లో ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యం లో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మన్యూనతా భావాలకు లోనుకాకుండా ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.ఆలమూరు ఏజీపీ బూసి విద్యాప్రసన్న పాల్గొని ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల్లో ప్రతిభా పాటవాలకు, సృజనాత్మక శక్తులకు ఎలాంటి కొరత ఉండదన్నారు. భవిత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యా ప్రసన్న దంపతులు పళ్ళు, వాటర్ బాటిల్స్ అందించారు. ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన దివ్యాంగ దినోత్సవంలో భాగంగా ప్రిన్సిపాల్ డా.వి నరసింహ స్వామికి అధ్యాపకులు దుశ్శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ దివ్యాంగులపై ప్రేమపూర్వక భావాన్ని ప్రదర్శించాలని కోరారు.




## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం బందారులంక గ్రామానికి చెందిన శ్రీ పేరి రామేశ్వర శర్మ & బాసిన గంగరాజు జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు కలయిక, 1997-98 సంవత్సరానికి చెందిన విద్యార్థులు 27 సంవత్సరాల తర్వాత తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవటం జరిగింది, వృత్తి పరంగా పలు ఉద్యోగాలు వృత్తులలో ఉన్నటువంటి వారంతా చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్తీక మాసం చివరి రోజు కావడంతో వనభోజనాలు ఏర్పాటు చేసుకొని ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆద్యంతం ఆనందంగా గడిపారు, అదేవిధంగా వచ్చే వేసవికాలంలో తమ తమ కుటుంబాలతో ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాన గణేష్, ఆకెళ్ళ రామ కృష్ణ, కాండ్రేగుల శివ రాజు, యండమూరి అచ్యుత్, పిచ్చుక డోలార్క్ సత్యం, మామిడిశెట్టి విష్ణు ప్రసాద్, విత్తనాల సురేష్, బల్ల నాగమణి, లక్కింశెట్టి దుర్గ, బల్ల కామేశ్వరి, భోజన పల్లి వాసవి, దంగేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

భారత మాజీ రాష్ట్రపతి

## డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 140 జయంతి వేడుకలు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ 140 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ అనురాధ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ 1884 డిసెంబర్ 3 తేదీన జన్మించారు. ఈయన భారతదేశానికి మొదటి రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించారు. భారతదేశానికి రెండుసార్లు రాష్ట్రపతి చేసిన ఏకైక వ్యక్తి అని ఇతనిని ప్రేమగా బాబు అని పిలిచేవారు అని తెలియజేశారు. భారత జాతీయ



కాంగ్రెస్‌లో చేరి మహాత్మాగాంధీ మద్దతుధారునిగా 1931 సంవత్సరంలో జరిగిన ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో పాల్గొని జైలు శిక్షను అనుభవించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని నివాళులర్పించారు.

## చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

**రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్**



**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** 3 లక్షలు నగదు, 48 గ్రాములు బంగార ఆభరణాలు స్వాధీనం. ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన విశ్వనాధుల వీరభద్రరావు ఇంట్లో నవంబర్ 26వ తేదీన రూ. 3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలు (నెక్లెస్) గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు ఎస్ఐ ఎం అశోక్ కేసు నమోదు చేశారు. ఈ కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టిన రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో వీరభద్రరావు సమీప బంధువులపై సీఐ విద్యాసాగర్ అనుమానం వ్యక్తం చేస్తూ వారిదైన శైలిలో దర్యాప్తు చెయ్యిగా చొప్పెల్ల వద్ద అనుమానస్పదంగా తిరుగుచున్న కడియం మండలం రాజవోలు గ్రామానికి చెందిన తమ్మ వినోద్ కుమార్, అదే గ్రామానికి చెందిన ఏలూరు పవన్ కుమార్ లను నిలదీయడంతో ఈ నేరం తామే చేసినట్లు అంగీకరించగా వారిని అరెస్టు చేసి వారు దొంగలించిన రూ.3 లక్షల నగదు, 48 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకున్నట్లు సిఐ విద్యాసాగర్ తెలిపారు. అతి తక్కువ కాలంలో ఈ కేసును చేదించిన రావులపాలెం సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్ఐ ఎం అశోక్, ఇన్చార్జ్ ఎస్సై ఎస్ రాము, సిబ్బంది ఎస్ బ్లేస్సన్, పి గంగాధర్, బి నెహ్రూ, బి శ్రీనివాసు, సిహెచ్ దుర్గాప్రసాద్ లను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, కొత్తపేట డిఎస్పి వై గోవిందరావు అభినందించారు.

## గోడిలో ఘనంగా అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం

- భవిత కేంద్రాలు అనేక వసతులతో చక్కని విద్యని అందిస్తున్నారు
- డిఈఓ షాలీంమ్ భాష



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగం అల్లవరం మండలంలోని గోడి భవిత కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి కె.కిరణ్ బాబు అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవాని నిర్వహించారు. ఎం.ఇ.వో మాట్లాడుతూ పిల్లలను రోజూ భవిత కేంద్రాలకు తీసుకురావడం వల్ల వారిలో ప్రజ్ఞాస్థాయి పెరిగి సమాజంలోని సాధారణ పిల్లల వలె ప్రవర్తనా నైపుణ్యాలు మెరుగవుతాయని అన్నారు. ఈ కార్యక్రమాని ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సలీంభాషా హాజరై ప్రభుత్వం ప్రతీ మండలంలో భవితాకేంద్రాల ద్వారా దివ్యాంగులకు అనేక వసతులతో చక్కని విద్యను అందిస్తున్నాయని, తల్లితండ్రులు అధైర్య పడకుండా పిల్లలను బాగా చదివించి వారు బంగారు భవిష్యత్తుకు బాటవేయాలని అన్నారు. భవిత కేంద్రంలో గల టీచర్స్ యొక్క సేవలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల తహశీల్దార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి సర్టిఫికెట్స్ కావాల్సి వచ్చినా ఏ విధమైన అడ్డంకులు లేకుండా మంజూరు చేస్తామని అన్నారు.

జిల్లా సహిత విద్యా సమన్వయ కర్త ఎం.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ 22 మండలాలలోగల భవిత కేంద్రాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ 405 మందికి ఎస్కార్ట్ అలవెన్సులు, 409 మందికి రవాణాభత్యం, 913 మందికి బాలికల ప్రోత్సాహం, హెరామ్ బేస్ట్ అలవెన్సులు 220 మందికిగాను మొత్తం 51 లక్షల రూపాయిలు నేరుగా తల్లుల ఖాతాలకు విడదల చేయడం జరిగిందని అన్నారు. రామన్ బాబురాజు విద్యార్థులకు, తల్లితండ్రులను, అధికారులకు భోజనాలు ఏర్పాటుచేయగా, అల్లవరం మండల ఎస్.ఐ హరీష్ స్వీట్స్ పంచారు. స్వప్న ఫ్రూట్స్ పంచారు.ఈ కార్యక్రమానికి సమగ్రశిక్ష ఎ.ఎం.వో పి.రాంబాబు, ఎ. ఎస్. ఐ రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మీవతి, హెచ్. ఎం. ఎన్.కె. బేగం, ప్రత్యేక ఉపాధ్యాయులు టి.శ్రీను, ఎ. భవాని, సి.ఆర్.ఎం.టిలు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి కార్తీక మాస ఆదాయ వివరములు

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** 2022-23 సంవత్సరం కార్తీక మాసంలో ఆదాయం రు:1,02,66,805/-గత సంవత్సరం 2023-24 కార్తీక మాసంలో ఆదాయం రూ:2,28,83,393/ ఈ సంవత్సరం 2024-25 కార్తీక మాసంలో వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆదాయ వివరాలు మొత్తం రు.3,37,13,952/- ఆదాయం వచ్చినది.సేవలు వల్ల ఆదాయం రు.5,75,977/- ప్రత్యేక దర్శనం వల్ల ఆదాయం రు.60,59,000/- (రూ:50/-) విశిష్ఠ దర్శనం వల్ల ఆదాయం



రు.80,86,800/- (రూ:200/-) వేదాశీర్వచనం వల్ల ఆదాయం రు.47,54,160/- (రూ:1116/-) అన్నప్రసాద విరాళములు ద్వారా ఆదాయం రు.56,88,852/-లడ్డు విక్రయం రు.61,24,230/-ఇతర విరాళాల ఆదాయం రు.1,38,832/- ఆన్లైన్ ద్వారా ఆదాయం రు.22,86,101/-మొత్తం రు.3,37,13,952/- ఆదాయం వచ్చినది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## నీటి సంఘాల ఎన్నికలు, అపార్ ఐడిలు, ఉపాధిహామీ..రోడ్లుపై సమీక్ష

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు అయిన విద్యార్థుల ఆపార్ ఐ డి క్రియేషన్ , నీటి సంఘాల ఎన్నికలు, ఉపాధి హామీ రోడ్ల నిర్మాణం, ఎం ఎస్ ఎం ఈ సర్వే, ధాన్యం కొనుగోలు వంటి అంశాల పై ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహసీల్దార్ వి వి ఎల్ నరసింహ రావు మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అంశాలలో మండల పురోగతి మెరుగు పరుచు కోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వీడియో కాకు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో లో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహసీల్దార్ వి వి ఎల్ నరసింహ రావు, ఏ ఈ పి ఆర్ ఫకీర్, ఏ ఓ లక్ష్మణ రావు, ఏ ఓ అగ్రి కల్చర్ సత్యనారాయణ ఆర్డబ్ల్యూఎస్ స్వామి, ఎం ఈ ఓ కిరణ్ బాబు ఏ పి ఓ శ్రీను బాబు పాల్గొన్నారు.





## 12 వాహనాలపై కేసులు - రూ.42 వేలు అపరాధం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాస్ నిబంధనల కొరడా ను ఝుళిపించారు. కత్తిపూడి, అన్నవరం, రౌతులపూడి రహదారుల్లో వాహనాలను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. రవాణా శాఖ నిబంధనలను అతిక్రమించి ప్రయాణిస్తున్న 12 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ. 42,000లను అపరాధ రుసుంగా విధించారు. రవాణా శాఖ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వాహనం చోదకులను హెచ్చరించారు. ముఖ్యంగా కూలీ పనులు కోసం వెళ్ళే కూలీలను 20 మంది పైగా ఒక్కో ఆటోలలో ఎక్కించుకుని రవాణా చేస్తున్నారనీ, ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.



## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరులోని ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ సెంటర్ భవిత్ సెంటర్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎండిఓ చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో భవితాసెంటర్ లో అందించే సేవల్ని దివ్యాంగ చిన్నారులు సద్వినియోగం చేసుకోనేటట్లు తల్లిదండ్ర లు అవగాహన కల్గి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పండా కిష్టయ్య , ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో . శ్యామ్ రాజు చిన్నారుల అభివృద్ధి చెందుతున్న తీరును కొనియాడారు. ఈ సందర్భంగా పిల్లలకు, స్వీట్, హాట్, స్నాక్స్, రగ్గులు, బహుమాతులు అందజేశారు. శ్యాం సుందరబాబు, అమతి కే.జయక్ష్మీ , శారద దివ్యాంగుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### గిరిజన గురుకుల పాఠశాల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు..

## లెక్చరర్స్ మీద వివక్ష ఎందుకు ?

- ఆదివాసి జేఏసీ
- ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరంమండలం,కోతుల గుట్ట గ్రామంలో ఆదివాసి జేఏసీ మరియు ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గిరిజన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు మరియు లెక్చరర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో గిరిజన గురుకుల పాఠశాల అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వారి సమస్యలను పరిష్కరించడానికి మాకు మద్దతు తెలపాలని కోరియున్నారు. అనంతరం ఆదివాసి జేఏసీ రాష్ట్రకార్యదర్శి కుంజా అనిల్ మరియు ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మాట్లడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 191 గిరిజన గురుకుల పాఠశాలలో 1656 మంది గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు అవుట్ సోర్సింగ్ ద్వారా గత 15 సం"రాల నుండి అతి తక్కువ జీతంతో పని చేస్తూ వస్తున్నారు ఇప్పటి వరకు ఏంతో మంది విద్యార్ధులను తీర్చి దిద్ది ప్రయోజకులను చేశారు ఈ ఉద్యోగాన్ని నమ్ముకొని ఎప్పటికైనా ప్రభుత్వం వాళ్లని ఆదుకుంటుంది అనే నమ్మకంతోనే ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాదికారి కె అర్జున్, కారం రామకృష్ణ, మధాల చంటి, గురుకుల పాఠశాల అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పాయం శాంతి కుమారి, పులి శారద, పి భయమ్మ, ఎం శారద, డి ముత్తయ్య, కె పల్లవి, దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోరాడుదాం

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోరాడుతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కల్లేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఎం తొమ్మిదవ మండల మహాసభ లో ఆయన పిలుపునిచ్చారు. అమరజీవి సోడే సుబ్బయ్య కంగాల రంగయ్య నగర్ పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ప్రభావంతో ముంపు మండలాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుందని దశాబ్ద కాలంగా నిర్వాసితుల పక్షాన ఉండి పునరావాసం పరిహారంపై ఎర్రజెండా పార్టీ సిపిఎం పోరాడుతూనే ఉందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఆనాడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సరైన సాంకేతిక పరిజ్ఞానం పాటించకపోవడం అలాగే నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ అందించడంలో కేంద్ర ప్రభుత్వంపై ఎటువంటి ఒత్తిడి తీసుకు రాకపోవడంతో పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా నిర్వాసితుల పట్ల సరైన న్యాయం చేయకపోగా కేంద్రం నుండి నిధులు రాబట్టే ప్రయత్నంలో పూర్తిగా విఫలం అయింది అన్నారు. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టే బహుళార్థక సాధక ప్రాజెక్టు నిర్మాణంపై రెండు ప్రాంతీయ పార్టీలు కేంద్రం నుండి నిధులు తెచ్చి నిర్వాసితులకు ఇవ్వాల్సింది పోయి అక్రమ వ్యాపారాలకు తెర లేపిందన్నారు. పేదలకందే ఉచిత బియ్యం 73 వేల కోట్ల రూపాయల విలువైన బియ్యం దొంగల పాలు అయిందన్నారు. నూతన ప్రభుత్వం వచ్చి ఆరు నెలల కాలంలో 634 వేల కోట్ల రూపాయల అక్రమ గంద వ్యాపారం జరిగిందని 9800 కోట్ల కరెంటు బిల్లులు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. 27 వేల కోట్ల రూపాయల కరెంటు చార్జీలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం 2.40 పైసలకు యూనిట్ విద్యుత్తు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసి ఐదు రూపాయలకు పెంచి విద్యుత్ కొనుగోలు చేసి జగన్ ప్రభుత్వం 1750 కోట్లు కమిషన్ దండుకొందన్నారు. ఆదానితో ఒప్పందం కుదుర్చుకొని ఎనిమిది లక్షల కోట్ల రాష్ట్ర సంపదను దోచుకున్నారని తెలిపారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడేవారు లేరని చంద్రబాబు ఎన్నికల ముందు అరకులో జీవో నెంబర్ మూడు అమలు చేసి ప్రత్యేక డిఎస్సీని అమలు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు నోరు మెదపడం లేదన్నారు. కొమరం భీమ్ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో మన్య ప్రాంతంలో హక్కులకై పోరాటాలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో డబల్ ఇంజన్ సర్కార్ బిజెపి బుల్డోజర్ రాజకీయాలు చేసి ఇళ్ళను కూల్చే పనిలో దూసుకుపోతున్న తరుణంలో సిపిఎం జాతీయ నాయకురాలు బృందా కారత్ అడ్డుపడి ఖబర్దార్ మీ బుల్డోజర్ రాజకీయాలు ఆపాలని తాఖీదు ఇవ్వడంతో బిజెపి తోక ముడిచిందని ఎర్రజెండా సత్తా ఏమిటో ఢిల్లీలోనే బట్టబయలైందని ఈ సందర్భంగా తెలియజేశారు. బిజెపి దుర్మార్గాలను రాష్ట్రానికి రావాల్సిన విధులను తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు ప్రధాని మోడీని ప్రశ్నించేందుకు భయపడుతున్నారని వత్తిడి తెస్తే జైల్లోకి పంపుతారేమోనని ఆందోళన చెందటం పరిపాటిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్. జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్. ఎర్రంశెట్టి శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు. కూనవరం మండల కార్యదర్శి మేకల నాగేశ్వరరావు. మండల కార్యదర్శి సీసం సురేష్, పులి సంతోష్. రంగమ్మ. మల్లం సుబ్బమ్మ. ఎంపీటీసీ ముర్రం లక్ష్మి. వేఖ రాజ్ కుమార్. పిఎన్ఎం కళాకారులు మొట్టం రాజయ్య పట్రా రమేష్, నాయకులు చిన్నయ్య కారం నాగేష్, కారం సుబ్బారావు. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### సహకార సంఘాల ద్వారా

## రైతులకు బరకాల సరఫరా

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** 14,40,000 రూపాయల విలువ గల 800 బరకాలను 65 సహకార సంఘాలకు పంపిణీ అవసరమైన రైతులు బరకాలను వినియోగించుకుని.. అవసరం తీరిన తర్వాత తిరిగి సహకార సంఘాలకు ఇచ్చేట్లుగా ఏర్పాట్లు, సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు బారకాలు సరఫరా చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. మంగళవారం అయినవిల్లి మండలం, సిరిపల్లి రైతు సేవా కేంద్రంలో నలుగురు రైతులకు జాయింట్ కలెక్టర్ బరకాలు సరఫరా చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను వర్షాల మూలంగా కోల్పోకుండా కాపాడుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు సహకార సంఘాల ద్వారా జిల్లావ్యాప్తంగా బరకాలు అందిస్తున్నామన్నారు. అవసరమైన రైతులు పీఏసీయస్ ల ద్వారా బరకాలు తీసుకుని ఉపయోగించుకుని అవసరం తీరిన తర్వాత తిరిగి సహకార సంఘాలకు ఇచ్చేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 151 పిఎసిఎస్ ల పరిధిలో 221 క్లస్టర్లలో ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహకార అధికారి యస్ మురళి కృష్ణ, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

## ఇంఛార్జిగా ముద్రగడ గిరి నియామకం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిగా ముద్రగ పద్మనాభం రెండో కుమారుడు గిరి నియమితులు అయ్యారు. పద్మనాభం సేవలకు గుర్తింపుగా ఆయన కుమారుడు గిరికి ఈ కీలక భాధ్యతలను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అప్పగించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 మంది ఎమ్మెల్యేల విజయంతో ఘోర పరాజయం పాలైంది. మంత్రులుగా పని చేసిన వారే గాక సీనియర్ రాజకీయ నేతలు ఓడిపోయారు. ఎన్నికల ఫలితాల తర్వాత పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు వైఎస్సార్‌సీపీకి గుడ్ బై చెబుతూ ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో భాధ్యులు కూడా లేని పరిస్థితి కనిపిస్తోంది. తర్వాత ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆ పార్టీ అంతర్గత విధి విధానాల అమలులో కొత్త స్ట్రాటజీని అనుసరిస్తూ ఉన్నారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ ఉన్నారు. పార్టీ అనుబంధ విభాగాలు, జిల్లా అధ్యక్షులతో పాటుగా అవసరమైన చోట్ల నియోజక వర్గాల్లో ఇంఛార్జ్‌లను మారుస్తూ ఉన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కూడా గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారు. అప్పటి నుంచి ఆయన పార్టీలోనూ, నియోజకవర్గ రాజకీయాల్లోనూ కూడా క్రియాశీలక కార్యాచరణకు దూరంగా ఉంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే పార్టీలో ఆయన పాత్ర కనుమరుగైన పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నేత ముద్రగడ పద్మనాభం కుమారుడు ముద్రగడ గిరికి ప్రమోషన్ ఇచ్చారు.

గిరికి కీలక బాధ్యతల్ని అప్పగించారు. ఆయన్ని ప్రత్తిపాడు నియోజక వర్గం సమన్వయకర్తగా నియమించారు. అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో గిరికి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. త్వరలోనే ఆయన ప్రత్తిపాడు నియోజక వర్గ పార్టీ ఇంఛార్జ్ బాధ్యతల్ని స్వీకరించనున్నారు.

### ముద్రగడ గిరిబాబుకి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

### - బి,గోవింద్‌బాబు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం తనయుడు ముద్రగడ గిరిబాబుని నియమించడంతో ప్రత్తిపాడు నియోజక వర్గ వైసిపి శ్రేణులతో ముద్రగడ నివాసం కోలాహాలంగా మారింది. ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డ్ కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో ఆయనని పలువురు వైసీపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నేత గిరిబాబు నాయకత్వంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోవిందుతో పాటు యర్రవరం సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు,ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం,అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు దలే చిట్టిబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ,గుల్లంపూడి గంగాధర్,యువ నాయకులు బీశెట్టి స్వామి,బుద్ధ గణేష్, శేఖర్, సిరి పరుపు రాజేష్, దత్తి రాజా ,చిలకమర్తి వెంకటరమణ, చిలకమర్తి భాస్కర్ తదితరులు గిరిబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు

## 7న ప్రభుత్వ బడుల్లో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎడ్యుకేట్, ఎంగేజ్, ఎంపవర్ లక్ష్యాలతో విద్యా శాఖలో సమూల మార్పులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచడం, తమ పిల్లల ప్రగతిని, ప్రవర్తనను తెలుసుకుని పాఠశాల సక్రమ నిర్వహణకు తల్లి, దండ్రుల సూచనలు, సలహాలు స్వీకరించేందుకు, తద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను సమాజానికి అందించడం, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రజల చేయూత స్వీకరించేందుకు మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహణకు సన్నద్ధమైంది. ఈ నెల 7 న పూర్తి స్నేహపూరిత, పండుగ వాతావరణంలో ఈ సమావేశాల నిర్వహణకు అజెండాను విడుదల చేసింది. దీనిని రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థకు అతి పెద్ద పండుగగా అభివర్ణిస్తున్నారు. డిసెంబర్ 7న రెడీగా ఉండండి అంటూ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆహ్వానం పలుకుతూ లేఖ విడుదల చేశారు. డిసెంబర్ 7న మెగా సమావేశం నిర్వహిస్తున్నానని, అందరూ హాజరు కావాలని కోరారు. దేశంలోనే తొలి సారిగా రాష్ట్రం అంతటా ఒకే సారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నట్లు లేఖలో ప్రస్తావించారు. సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా హాజరు కావాలని కోరారు. ఈ మెగా సమావేశం బడుల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందని, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుంది.




విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుందని మంత్రి లోకేష్ అభిప్రాయ పడ్డారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచడం.. వారి తల్లిదండ్రులను పాఠశాలలకు దగ్గర చేయడం అనేది మన ప్రభుత్వం లక్ష్యం. పేరెంట్-టీచర్ మీటింగ్‌కు హాజరయ్యే ప్రజా ప్రతినిధులు అందరూ ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. మీ పార్టీ జెండాలు. కండువాలు, రంగులు వేసుకుని రావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా డిసెంబర్ 7న జరగబోయే మెగా పేరెంట్- టీచర్ మీటింగ్‌లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ అందరికీ ఇదే నా ఆత్మీయ ఆహ్వానం' అంటూ లేఖలో పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్. ఇందుకోసం రాష్ట్ర స్థాయి అధి కార్లు ఇప్పటికే పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు వెబెక్స్‌లో సూచనలను అందించారు. తమ పిల్లలు చదువుపరంగా, పాఠశాలలో సామాజికంగా ఎలా మెలుగు తున్నారన్నది, ఇతర ఆంతరంగిక విషయాలు తెలుసుకుని దానికి అనుగుణంగా విద్యార్థులకు బోధన సాగించేందుకు ఉపాధ్యాయులకు అవకాశం ఉండడంతో ఈ సమావేశాలు తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు కూడా సరైన వేదిక కానుంది.

## జీడిపిక్కల కార్మికుల కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇంటర్ స్నాక్ క్యాష ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏలేశ్వరం మండలంచిన్నింపేట జీడి పిక్కల పరిశ్రమను తెరిపించి, ఉపాధి కాపాడాలని కోరుతూ పరిశ్రమ ముందు కార్మికులు 18వ రోజు కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియ చేయడం జరిగింది .తక్షణమే పరిశ్రమను తెరిపించి కార్మికులకు ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. 18వ రోజులుగా కార్మికులు రోడ్డుపై పోరాడుతున్న యాజమాన్యం కానీ , ప్రభుత్వ అధికారులు కానీ ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. పరిశ్రమను తెరిపించి 409 మంది మందికి ఉపాధి ఇవ్వాలని అన్నారు. కొత్త పరిశ్రమలు రావాలని కానీ ఉన్న పరిశ్రమలను మూసివేయడం సరికాదని ,ప్రభుత్వం చొరవ తీసుకుని పరిశ్రమను



తెరిపించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ స్నాక్ జీడిపిక్కల కార్మికుల యూనియన్ నాయకులు అనిశెట్టి. వీరబాబు, కె.చక్రధర్, సిహెచ్. గోవిందు, ధర్మజీ, వి.దుర్గా ప్రసాద్, ఎస్.జయలక్ష్మి, బి. భీమరాజు, నాగలక్ష్మి, జి.వరలక్ష్మి, వై.శివా లక్ష్మి, వై.నాగమణి టి.దేవి, అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఫ్లోరింగ్ మరమ్మతులకు జమలాన్ రూ.25000 వ్యయంతో ఏర్పాటు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** యటపాక మండలం కన్నాయిగూడెం లోని ఫెర్గిషన్ పేటలోని ప్రభుత్వ పాఠశాల ఫ్లోరింగ్ పగిలిపోయి గోతులు ఏర్పడడంతో క్రిమి కీటకాలు అందులో చేరి చిన్నారి విద్యార్థులకు వాటి బారిన పడి ప్రమాదం పొంచి ఉండటంతో గ్రామస్తులు ఉపాధ్యాయులు ఈ విషయాన్ని ఆయుర్వేద వైద్యులు జె కె. సి టి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి 25వేల రూపాయల వ్యయంతో పూర్తిస్థాయిలో దెబ్బతిన్న పాఠశాల ఫ్లోరింగ్ ను సిమెంటు నాపరాళ్ళు కాంక్రీట్‌తో ఫ్లోరింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం మంగళవారం పాఠశాల సిబ్బంది గ్రామస్తులు జమాల్ ఖాన్ను తమ గ్రామానికి ఆహ్వానించి శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మానే ప్రవీణ్. విజయ కమిటీ చైర్మన్ నరేష్. సోడే రాజు కుసుమ వెంకన్న బాబు, ట్రస్ట్ సభ్యులు జావేద్, సిబ్బంది రసూల్ విక్కీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకులు పుక్కాల శ్రీనివాసును పరామర్శించిన రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం తెలుగుదేశం సీనియర్ నాయకులు మండల సోషల్ మీడియా కన్వీనర్ పూక్కాల శ్రీనివాస్ కాలికి గాయమై అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రుడా చైర్మన్ రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పుక్కాల శ్రీనివాస్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వారితో కొంతసేపు గడిపి వారికి ధైర్యాన్ని చెప్పారు. వీరితోపాటు ఓబులేసు చైతన్య, కాండ్రు శేఖర్, కాండ్రు శ్రీను, పిట్ట రాజు, సింగవరం సర్పంచ్ సంగాని చిన పోసియ్య పరామర్శించిన వారిలో ఉన్నారు.



## పీఎంపీలు తమ పరిధిలోనే ప్రధమ చికిత్సలందించాలి

### -రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) కోరుకొండ మండలం బుల్లెద్దుపాలెం సుబ్బారెడ్డి తోటలో మంగళవారం మండల అధ్యక్షులు కుంచే వినోద్ అధ్యక్షతన సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీఎంపీ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీలు తమ పరిధిలోనే ప్రాధమిక వైద్యం అందించాలని, ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై అవగాహన పెంచుకొని ప్రజలకు మేలైన వైద్య సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం, మండల కార్యదర్శి సూరిశెట్టి భాస్కర్, కోశాధికారి బీహెచ్ శివకుమార్, గోకవరం కార్యదర్శి వై పవన్ కుమార్, జి లాజర్, జి నాని, పట్నాయకుని శ్రీనివాస్, టి రామకృష్ణ, వి సత్తిబాబు, పీవీఎస్ ప్రసాద్, గంగాధర్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.




విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


# నిరుపేదలం....కనికరించండి

### - ఇంటి నిర్మాణం అడ్డుకోవద్దని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నలభై ఏళ్ళుగా ఉంటున్న నివాసం శిధిలావస్థకు చేరడంతో పాత గోడలపై శ్లాబ్ వేసుకుంటుంటే నగరపాలక సంస్థ అధికారులు అడ్డుకోవడం పై రాజేంద్రనగర్ కు చెందిన కక్కల నూకరాజు, కక్కల దుర్గమ్మ వాపోయారు. సెంటు స్థలంలో రెండు కుటుంబాలు నివసి స్తున్నామని, బత్తిన సుబ్బారావు హయాంలో 1974లో తమకు పట్టాలు ఇచ్చారని, అప్పటి నుండి ఇదే స్థలంలో నివసిస్తు న్నామని, శ్లాబ్ శిధిలావస్థకు చేరి ముక్కలుగా పడిపోతుండటంతో పాత గోడలపై కొత్త శ్లాబ్ వేయడానికి అప్పు తెచ్చి మెటీరియల్ తీసుకురాగా నగర పాలక సంస్థ అధికారులు అడ్డుకున్నారని తెలిపారు. అయితే తమ ఇంటి పట్టా కనబడటం లేదని, ఈ విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కా చిట్టిబాబు దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడిన వారు కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని, తమ ప్రభుత్వంలో తనకు ఇలా జరగడం బాధ కలిగిస్తుందని కన్నీటిప ర్యంతమయ్యారు. రాజమహేంద్రవరం సిటి శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్తామని, తమకు న్యాయం చేయాలని కోరారు.

## దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలకు నిధులు మంజూరు చెయ్యాలి

### - ధవళేశ్వరం ఎల్.ఎం.సి అధికారులకు వినతి పత్రం అందజేసిన ఆదివాసి జేఏసీ





**- దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం, పారా లీగల్ వాలంటీర్, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథార్టీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ యలగాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండల పరిధిలోని (1) 44 గ్రామాలు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా సర్వం కోల్పోయిన పోలవరం నిర్వాసితులకు శాస్త్రీయ సమగ్ర పునర్వాసం కల్పించాలని (2) దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని (3) పోలవరం నిర్వాసితులకు రావలసిన ఆర్ అండ్ అర్ ప్యాకేజీ గురించి మరియు మొదలైన సమస్యలను పై రాజమహేంద్రవరం, ధవలేశ్వరం ఎల్ఎంసి యూనిట్ 1 అధికారులకు వినతి పత్రం ఇచ్చామన్నారు.

ఈ పై విషయాలు పై సంబంధిత అధికారులు స్పందిస్తూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథార్టీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారాలీగల్ వాలంటీరు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఊట్ల శ్రీను వాసురెడ్డి, మడకం చంద్రరావుదొర, కొమరం బాపన్నదొర, తాటి వెంకన్నదొర తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యంగుల దినోత్సవం

**చాగల్లు, విశ్వం వాయిస్ న్యూస్:**

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను భవిత కేంద్రం మంగళవారం చాగల్లు నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చాగల్లు మండల విద్యాశాఖ అధికారులు యు.గురునాథం సి.హెచ్ . శుభాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు వారికి బహుమతులను అందించారు. విద్యార్థులకు పళ్ళు, రుచికరమైన భోజనాన్ని మానవతా సంస్థ వారు పంపిణి చేశారు. భవిత సెంటర్ నుండి పిల్లలకు రంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధికారులు, మానవతా సంస్థ వారు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సి. హెచ్. శుభకర్ మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలు అనేక విధాలుగా రాణిస్తున్నారని మీకు కూడా అటువంటి అవకాశాలు ఉన్నాయని అందరూ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక జిల్లాకు కలెక్టరుగా ఒక దివ్యాంగ వ్యక్తి పనిచేయు చున్నారని ఉదాహరణతో తెలియజేశారు. ఎంఈఓ యూ గురునాథం మాట్లాడుతూ దివ్యాంగులకు చక్కని విద్య భవితా సెంటర్లో దొరుకుతుందని వారం వారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు ఫిజియోథెరపీ చేస్తున్నారని ఈ అవకాశాలను కూడా ఉపయోగించుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాటను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని భవిత కేంద్రం అయ్యి ఆర్టి టీచర్ ఎం శిరీష చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అధికారులకు, తల్లిదండ్రులకు, మానవతా సంస్థ అధ్యక్షులు ప్రసాద్ సభ్యులు సూరిబాబు వాసు , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి భవిత సెంటర్ ఐ ఈ ఆర్ టి టీచర్ శిరీష హృదయపూర్వక కృతజ్ఞతలుతెలియజేశారు.



### 6నుంచి షణ్ముఖ పీఠంలో

# సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు

### - షణ్ముఖ పీఠాధిపతి శ్రీశీశ్రీ స్కంద స్వామిజీ వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు అఫీషియల్ కాలనీ జడ్పీ హైస్కూల్ రోడ్ లో వెలిసిన శ్రీచక్ర సహిత శ్రీవల్లి దేవ సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధి షణ్ముఖ పీఠంలో చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో సుబ్బారాయుడు షష్టి మహోత్సవాలు డిసెంబర్ 6 నుండి 17తేదీ వరకు నిర్వహించనున్నట్లు షణ్ముఖ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్కంద స్వామిజీ తెలిపారు. మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్వామిజీ మాట్లాడుతూ ప్రతియేటా మాదిరిగా ఈ ఏడాది కూడా హిందూ ధర్మానికి అనుగుణంగా సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రతిఒక్కరూ గర్భాలయంలోకి ప్రవేశించి స్వామివారికి అభిషేకం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కుల మతాలకు అతీతంగా ఎవరైనా సరే సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారికి అభిషేకం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. సేవాభావంతో ఇక్కడ నిర్వహణ చేస్తున్నామని, శ్రీ వల్లీ దేవసేన సమేత కల్యాణ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రతిష్ట చేశామని, అక్కడ అభిషేకాలు చేసుకోవచ్చని స్వామిజి చెప్పారు. ఆలయంలో అభిషేకం పాలలో పటిక బెల్లం అన్నీ కల్పి తీర్థంగా ఇస్తామని చెప్పారు. డాక్టర్లు, పోలీసు శాఖ, రెవిన్యూశాఖ తదితర ప్రభుత్వ ఉద్యోగులకు, వృద్ధులకు, వికలాంగులకు, చంటి పిల్లలతో వచ్చినవారికి ప్రత్యేక దర్శనం ఉటుందని ఆయన తెలిపారు.

యధావిధిగా ప్రసాద వితరణ ఉంటుం దన్నారు. ధర్మానికి, సంప్రదాయానికీ అను గుణంగా ఎలాంటి టికెట్లు పెట్ట కుండా స్వామివారిని దర్శిం చుకునే ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఏడాది విశేష కార్యక్రమాలు చేపట్టామని, చండీ యాగం, లలితా యాగం వంటివి నిర్వహి స్తున్నామని వివ రించారు. అందరూ వచ్చి స్వామివారిని దర్శించు కోవాలని కోరారు. కార్యక్రమాలు ప్రతియేతా మాది రిగానే ఉంటున్నాయని స్కంద స్వామిజి చెబుతూ, 6వ తేదీ శుక్రవారం ఉ.9 గం.లకు సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి కళ్యాణ మహోత్సవం జరుగు తుందన్నారు. 7వ తేదీ శనివారం షష్ఠి సందర్భంగా ఉ. 4 గం.ల నుండి సా.4 గం.ల వరకు "పాలాభిషేకం, అనంతరం తదు పరి సంప్రోక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 8వ తేదీ ఆదివారం ఉ. 7 గం.లకు స్వామి వారికి పుష్క రాల రేవులో వేలాయు ధ స్నానము అనం తరం108 కలశాల గోదావరి జలాలతో మూలవిరాట్టు కు అభిషేకము, సా. 6 గం.లకు సాయి బృందంచే నృత్య ప్రదర్శన జరుగుతాయని వివరించారు. 9వ తేదీ సోమవారం ఉ 9 గం.లకు లక్ష్మి యాగం, 10వ తేదీ మంగళవారం ఉ 6 గం.లకు 7:30, 8:30,9:30 గంటలకు అభిషేకములు అనంతరం అలంకార సేవ, 11వ తేదీ బుధవారం ఉ. 9 గం. ల నుండి" స్వర్ణాకర్షణ భైరవ హెూమం ఉంటాయని చెప్పారు 12వ తేదీ గురువారం ఉ. 8:30 ని. లకు శ్రీ బాలా మరియు లలితా త్రిపుర సుందరి అమ్మవార్లకు హెూవ ం సా. 5 గం.లకు సహస్ర దీపాలంకరణ, 13వ తేదీ శుక్రవారం ఉ. 8:30 ని.ల నుండి "108 దంపతులతో" కృత్తికా నక్షత్ర మాస కళ్యాణ మహోత్సవం 14వ తేదీ శనివారం ఉ.9 గం.లకు దత్త జయంతి సందర్భముగా దత్త హెూమం, 15వ తేదీ ఆదివారం ఉ. 8:30 ని. లకు స్వామి వారికి కావడి ఉత్సవం, సా. 4 గం. లకు స్వామి వారి నగర ఊరేగింపు, 16వ తేదీ సోమవారం ఉ 9 గం.లకు రుద్ర హెూమం జరుగుతాయని స్కంద స్వామిజీ వివరించారు. 17వ తేదీ మంగళవారంఉ 6 గం. లకు అభిషేకం అనంతరం ఉ.8 గం. లకు స్వామి వారికి అన్నాభిషేకం అనంతరం మ.12 గం. ల నుండి అన్న సమారాధన జరుగుతుందని అయన తెలిపారు. జొన్నలగడ్డ సత్య శ్రీనివాస్, పడాల వీరారెడ్డి, కొవ్వూరు సీతా రామలక్ష్మణ రెడ్డి, కొవ్వూరు సూర్య వరప్రసాద్ రెడ్డి, పామర్తి బాబురావు, కామారెడ్డి నాగరాములు, జూలగంటి కరుణాకర్, కాసాని నారాయణరావు, పితాని దుర్గాప్రసాద్, నేమాల వెంకట దుర్గాప్రసాద్, కుంచే సూర్య ప్రకాష్, న్యాయవాది సుబ్రహ్మణ్యం, స్కందానంద సేన, లలితా మండలి సభ్యులు పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యలు పరిష్కారానికి

# నిరంతరం కృషి చెయ్యాలి




- యూనియన్ గౌరవాధ్యక్షులు రెడ్డి మణి
- అధ్యక్షుడుగా పోతుల నాగశ్రీనివాస్
- నాగదేవి ఆటోస్టాండ్ ఓనర్స్, వర్కర్స్ యూనియన్ నూతనకార్యవర్గం ఎన్నిక

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక నాగదేవి ఆటోస్టాండ్ ఓనర్స్, వర్కర్స్ యూని యన్ నూతన క్యార్యవర్గం ఎన్నికయ్యింది. ఈ సంద ర్భంగా స్థానిక విక్రమహాలులో మంగళవారం జరిగిన సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులు రెడ్డి మణి మాట్లాడుతూ ఆటో కార్మికులు ఏద్కెతే నమ్మ కంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారో వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని సూచించారు. కార్మి కుల శ్రేయస్సే లక్ష్యంగా వారి సమ స్యలు పరిష్కా రానికి నిరంతరం పనిచేయాలని సూచించారు. యువ నాయకులు రాజమండ్రి సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ నగరంలో అన్ని వ్యవస్థలను ఒక తాటిపైకి తీసుకువచ్చి ముందుకు నడిపిస్తున్నారని, ఆటో కార్మి కులకు ఏ ఇబ్బంది ఎదురైనా ఎమ్మెల్యే దృష్టికి తీసు కువెళ్ళి పరిష్క రించుకోవాలని సూచించారు. టిఎన్ టియుసి అను బంధ, స్వర్ణాంధ్ర ఆటో స్టాండ్‌కు అను బంధంగా పనిచేసే నాగేదేవీ ఆటోస్టాండ్ ఓనర్స్, వర్కర్స్ అసోసియేషన్ సభ్యులంతా ఐక్యతగా ఉండాల న్నారు. అసోసియేషన్ అధ్యక్షులు పోతుల నాగశ్రీనివాస్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తమ కార్యవర్గం కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనిచేస్తామన్నారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా నిలబడి పనిచేస్తామన్నారు. అసోసి యేషన్ కార్యదర్శిగా కోరాడ శ్రీను, ఉపా ధ్యక్షులుగా వీసంశెట్టి లక్ష్మి దుర్గాప్రసాద్, సంయుక్త కార్యదర్శి కొల్లి నాగరాజు, కోశాధికారిగా బూల లక్ష్మణరావు, గౌరవ సలహాదారులుగా కొర్రపాటి మురళికృష్ణ, మద్దా దుర్గారావు, దారా సంజీవి, కార్యనిర్వాహక కార్యదర్శి షయ్యద్ హాజీవల్లీ, సంయుక్త కోశాధికారిగా కందిపిల్లి కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా నగర టిఎన్‌టియుసి అధ్యక్షులు నల్లం శ్రీను, ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డ్కెరెక్టర్ బుడ్డిగ రవిలు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు అంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. యూనియ న్ కార్యవర్గ సభ్యులు, ఆటో స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

## శబ్ద కాలుష్యం కలుగజేయు సైలెన్సర్లను అమ్మితే, చట్ట ప్రకారం చర్యలు

### ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్.ఉత్తర్వులు




**తూర్పుగోదావరి, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., ఉత్తర్వులు మేరకు గత వారం రోజులుగా వివిధ ప్రదేశములో రాజమండ్రి ట్రాఫిక్ పోలీస్ వారు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా శబ్ద కాలుష్యం కలుగజేస్తున్న 201 మోటార్ సైకిల్ లను గుర్తించి ప్రభుత్వం వారు నిర్దేశించిన ప్రమాణాల కంటే ఎక్కువ శబ్ద కాలుష్యం కలగజేసే మోటార్ సైకిల్ సైలెన్సర్లను ( పొగ గొట్టములు) తొలగింప చేసి మోటార్ వాహనం చట్ట ప్రకారం కంపెనీ అధికృత సైలెన్సర్లను బిగింపజేసి వాహ నదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి పంపడమైనది. ఈ సందర్భంగా ఎస్పీ ఉత్తరువుల మేరకు అటువంటి శబ్ద కాలుష్యం కలుగజేయు సైలెన్సర్లను అమ్మినచో, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని అన్ని ఆటోమొబైల్, షోరూములకు నోటీస్ జారీ చేయడమైనది. అదేవిధంగా నెంబర్ బోర్డు లేని మోటర్ వాహనములు కూడా తనిఖీ చేసి 54 మోటార్ సైకిల్ మరియు ఆటోలు గుర్తించి వాటిపై నెంబర్లు వ్రాయించి వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపడమైనది . ఈ సందర్భంగా ట్రాఫిక్ డి.ఎస్.పి ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...

శబ్ద కాలుష్యం కలిగే వాహన ములపైన, నెంబర్ బోర్డు లేని వాహనముల పైన ప్రతిరోజు తనిఖీ నిర్వహించబడునని, రెండోసారి కనుగొన్నచో చట్ట ప్రకారం అధిక మొత్తంలో జరిమానా విధించబడునని తెలియ జేయడమైనది



అమలాపురం పట్టణ లో ప్రథమ స్థానం లో

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా అమలాపురం పట్టణం 26వ. వార్డ్ 29వ. బూత్ పరిధి లో26 వార్డ్ ఇంచార్జి అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ, వార్డ్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రాంబాబు, 29 వ బూత్ కన్వీనర్ భాస్కర్ల రవితేజ ఆధ్వర్యంలో ఈరోజు ఇప్పటి వరకు 422 సభ్యత్వాలు చేయించి అమలాపురం పట్టణ లో ప్రథమ స్థానం లో నిలవడం జరిగింది. బూత్ కన్వీనర్ ల సమావేశం లో MLA అయితాబత్తుల ఆనందరావు ల26 వార్డ్ నాయకులకు అభినందనలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సుబ్బలమ్మా గుడి చైర్మన్ పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

## కీచక ఉపాధ్యాయుకి దేహశుద్ధి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు



**అంబేద్కర్ కోనసీమ జిల్లా,విశ్వం వాయిస్ న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నాగులంకలో కీచక ఉపాధ్యాయుకి దేహశుద్ధి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు. పి.గన్నవరం మండలం నాగుల్లంక మండల పరిషత్ పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడు.. 2, 3, 4 తరగతుల విద్యార్థినిలపై లైంగిక వేదింపులకు పాల్పడుతున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్.. చిన్న పిల్లలపై ప్రైవేట్ పార్ట్స్ పై చేతులు వేసి చిన్నపిల్లలను వేధిస్తున్న కీచక ఉపాధ్యాయుడు.. ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు.. రాజోలు మండలం మేరకపాలెంకు చెందిన పిండి శ్రీనివాస్ రెండు నెలల క్రితం నాగులంక ఎంపీపీ స్కూల్ కు వచ్చిన ఉపాధ్యాయుడు..



## భద్రతా చర్యలు, నేర నియంత్రణలో

# డ్రోన్ల వినియోగం పెంచాలి

### ప్రభుత్వ విభాగాల్లో విస్తృతంగా వాడాలి- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

### సచివాలయంలో మల్టీపర్పస్ డ్రోన్ డెమోని పరిశీలించిన సీఎం





**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** భద్రతా చర్యలు, నేరాల నియంత్రణకు డ్రోన్లను వినియోగిం చుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో బెంగళ నారుకు చెందిన ఓ ప్రైవేటు సంస్థ తాము రూపొందించిన మల్టీ పర్పస్ డ్రోన్ల డెమోని సీఎం ముందు ప్రదర్శించింది. ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఎన్ని వాహ నాలున్నాయి, అక్కడ తీసుకోవాలన్సిన చర్యలు ఏంటీ, భద్రతకు సంబంధించి ఆయా మార్గాల్లో ఉన్న లోటుపాట్లను ఈ డ్రోన్లను రియల్ టైమ్ లో అంచనావేసి చేరవేస్తాయని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. జన రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఈ డ్రోన్ల ద్వారానే పబ్లిక్ అనౌన్స్‌మెంటు కూడా చేసి రద్దీని నియంత్రించ వచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రోన్ల వినియోగం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రవాణ సదుపా యాలు లేని ప్రాంతాల్లో ప్రజలకు డ్రోన్ల ద్వారా మందులు చేరవేయాలన్నారు. పంచాయతీలు, మున్సిపాల్టీలో డ్రోన్ల వినియోగం పెంచి ఆ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగవడానికి, దోమల నియంత్రణకు మందుల పిచికారికి పెద్ద ఎత్తున ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అడవుల్లో కార్చిచ్చు లాంటి ప్రమాదాలను డ్రోన్ల ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రోన్ వినియోగం వల్ల కలిగే ప్రయో జనాలపై ప్రజల్లో కూడా అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో డ్రోన్ల వినియోగం విస్తృతప రచాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ, మెక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీఎం కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, పెట్టుబడులు మౌలికసదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఒడిశా నుండి వచ్చి.. గంజాయి తెచ్చి..

### నారాకోడూరులో స్వాధీనం చేసుకున్న గంజాయి



**చేబ్రోలు, పల్నాడు జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థులకు, యువకులకు, స్పిన్నింగ్ మిల్లుల్లో కూలీలకు గంజాయి విక్రయిస్తున్న ఒడిశాకు చెందిన నలుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుండి 4 కిలోలకు పైగా సరుకును, 400 మత్తు చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ముగ్గుర్ని గుంటూరు జిల్లా చేబ్రోలు పోలీసులు, ఒకర్ని పల్నాడు జిల్లా నరసరావుపేట ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను ఆయా స్టేషన్‌లలో పోలీసులు సోమవారం వెల్లడించారు. చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌లో తెనాలి డీఎస్పీ బి.జనార్ధన్‌రావు వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన హదానంద దాస్, ప్రసన్న రౌత్రే, కేంద్రపారా అక్కడి నుండి గంజాయిని తెచ్చి చిన్నచిన్న పొట్లాలుగా చేసి చేబ్రోలు, తెనాలి పరిసరాల్లో యువకులు, స్పిన్నింగ్ మిల్లుల్లోని కూలీలకు మధ్యవర్తుల ద్వారా అమ్ముతున్నారు. ఈ క్రమంలో సోమవారం చేబ్రోలు మండలం నారాకోడూరు పరిధిలని కామధేను ఫీడ్స్ వద్ద గంజాయి సంచులతో ఉండగా డీఎస్పీతోపాటు పొన్నూరు రూరల్ సిఐ వై.కోటేశ్వరరావు, చేబ్రోలు ఎస్ఐ డి.వెంకటకృష్ణ, సిబ్బంది దాడి చేశారు. పోలీసులను గమనించిన నిందితులు పారిపోతుండగా వారిని పట్టుకుని వారి వద్ద 4.2 కిలోల సరుకుని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు కొద్దిరోజుల క్రితం ఒడిస్సాలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి నుండి 4.2 గంజాయిని రూ.10 వేలకు కొనుగోలు చేసి రైలు, రోడ్డు మార్గాల ద్వారా నారాకోడూరుకు తెచ్చారని, దీన్ని దీపక్ అనే వ్యక్తి దగ్గర ఉంచి ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు వాటాలు వేసుకుని అమ్ముకుంటున్నారని పోలీసుల విచారణలో తేలింది. నరసరావుపేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సాకు చెందిన ఉదయానంద్ అనే వ్యక్తి మండలంలోని కోటప్పకొండ సమీపంలోని ఈటి గ్రామంలో చిన్న బడ్డీని నడుపుతున్నాడు. ఒడిస్సా నుండి గంజాయిని, మత్తు చాక్లెట్లను తీసుకొచ్చాడు. చాక్లెట్లతోపాటు గంజాయిని 10 గ్రాముల ప్యాకెట్‌గా చేసి ప్యాకెట్ రూ.200 చొప్పున రిక్షాపుల్లర్లు, కార్మికులు, కాలేజీ, పాఠశాల విద్యార్థులకు అమ్ము తున్నాడు. ఆయుర్వేద చాక్లెట్లంటూ సెవెన్‌మీనార్ పేరుతో మత్తు బిళ్లలను విద్యార్థులకు అమ్ముతున్నాడు.

దీనిపై సమా చారం అందుకున్న పోలీసులు సోమవారం బడ్డీకొట్టులో తనిఖీలు చేసి 170 గ్రాముల గంజాయి, 400 మత్తు బిళ్లలను స్వాధీనం చేసుకుని నిందితుణ్ణి అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో నరసరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎఇఎస్ కె.రవీంద్ర, సిఐ సోమయ్య పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ- ఓటు హక్కు కలిగి ఉన్నవారికి

## ప్రత్యేక క్యాజువల్ శెలవు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గానికి 05.12.2024 న జరగాల్సిన ఉపఎన్నికలు నేప థ్యంలో పోలింగ్ రోజున ఓటర్లకు ప్రత్యేక క్యాజువల్ సెలవు మంజూరు చెస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి / సహాయ రిటర్నింగ్ అధికారి టి. సీతారామమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఏలూరు, అల్లూరి సీతా రామరాజు జిల్లాల్లోని తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి ఉప ఎన్నికకు భారత ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటిం చడం జరిగింది. ఆ షె డ్యూల్ ప్రకారం గురువారం ఉదయం 8.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటు హక్కు కలిగి ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌లు ,అథారిటీలు, పైన పేర్కొన్న ఉపాధ్యాయుల నియోజక వర్గంలో నమోదైన తమ ఉద్యోగులు, కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఆఫీసు డ్యూటీకి ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతి వంటివి షిఫ్ట్ సర్దుబాట్లు చేసుకోవాలన్నారు. డ్యూటీ గంటలు తక్కువగా ఉండటం లేదా పోల్ రోజున అంటే 05.12.2024 ఉదయం 8.00 నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య వారి ఫ్రాంచైజీ హక్కును వినియో గించుకోవడానికి వీలుగా సర్దుబాటు చెయ్యాలన్నారు.



## రాజ్యసభ రేసులో.. గల్లా జయదేవ్

### అధిష్ఠానం పరిశీలనలో మాజీ ఎంపీ పేరు



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** రాజ్యసభలో అడుగు పెట్టాలని మాజీ ఎంపీ గల్లా జయదేవ్ ఉత్సాహ పడుతున్నారు. ఖాళీ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆశిస్తూ సీటు ప్రయత్నాలు చేస్తున్నారు. గుంటూరు లోక్సభ స్థానం నుంచి రెండు పర్యాయాలు విజయం సాధించిన జయదేవ్ మూడో పర్యాయం బరిలో నుంచి తప్పుకున్నారు. లోక్సభ సభ్యుడిగా ఉండి తనకున్న వ్యాపారాల మూలంగా ప్రజలకు అందుబాటులోఉండలేకపోతున్నా ననే భావనతో పాటు అప్పటి సీఎం జగన్ వేధింపుల నేపథ్యంలో రాజకీయాలంటేనే విరక్తి చెందారు. ఈ క్రమంలో గత ఎన్నికల్లో డాక్టర్ పెమ్మసానికి పోటీ చేసే అవకాశం లభించగా ఆయన గత ఎన్నికల్లో పోటీకి దూరమైనా పార్టీపై విధేయత గలుపును కాంక్షిస్తూ కుటుంబ సమేతంగా గల్లా వచ్చి ఓటు కూడా వేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు మంత్రి నారా లోకేశ్తో కూడా గతంలో లాగే సన్నిహిత సంబంధాలు కొనసా గిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజ్యసభలో అడు గుపెట్టాలనే ఆకాంక్షను ఆయన ఇప్పటికే చం ద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళారు. వివాద రహి తుడు, నిజాయితీ పరుడైన జయదేవ్ అభ్య ర్థిత్వాన్ని అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## దొడ్డిగుంట గ్రామ బిజెపి బూత్ కమిటీ ల నియామక సమావేశంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**రంగంపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ ల నియామక కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రంగంపేట మండలం బిజెపి రిటర్నింగ్ అధికారి రజని. బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన 138 బూత్ అధ్యక్షులు-పంజా దుర్గారావు, 139 బూత్ అధ్యక్షులు-పులిమి ప్రసాద్ ,140 బూత్ అధ్యక్షులు-తోట సూర్య చక్రం,141 బూత్ అధ్యక్షులు ఉద్దద్రావు శివను సత్కరించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల బిజెపి అధ్యక్షులు సాయిరామ్, ఏఆర్వోలు ఎం గుప్తా, టి భాస్కరరావు, జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు రామచంద్ర రావు, బీసీ సెల్ నాయకులు సుబ్రహ్మణ్యం, దొడ్డిగుంట గ్రామ క్రియాశీల సభ్యులు నాని, ప్రసాద్ వారామృత ప్రసాద్, జార్జి, మణికంఠ, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసెంబర్ రెండో వారంలో సీఎం చంద్రబాబు పోలవరం పర్యటన

- పోలవరం నిర్మాణంపై అదే రోజు షెడ్యూల్ విడుదల చేయనున్న ముఖ్యమంత్రి..
-పోలవరం ఆర్ ఆర్, భూసేకరణ బకాయిలు రూ.996 కోట్ల విడుదలకు ఆదేశాలు..
- ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ తాగునీరందించేలా నదుల అనుసంధానం, వాటర్ పాలసీ..
-డిసెంబర్-జనవరిలో హంద్రీ-నీవా, చింతలపూడి, వెలిగొండ ప్రాజెక్టుల పనులు ప్రారంభం..
- రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి.. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ తాగునీరందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలవరం, ఇతర ప్రాజెక్టులు, నదుల అనుసంధానం, వాటర్ పాలసీపై గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ రివ్యూ చేపట్టడం జరిగిందన్నారు.

సీఎం పోలవరం పర్యటన: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారని, అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్ ను విడుదల చేస్తారన్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఒక రోజు గానీ, ఒక గంట గానీ వృథా కాకూడదని సీఎం చెప్పారన్నారు. దీనిపై 10 రోజుల్లో మరింత క్లారిటీ తీసుకుని షెడ్యూల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ 5 నెలల్లోనే రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి స్థాయి అవగాహనతో షెడ్యూల్ రిలీజ్ చేసే స్థాయికి చేరుకోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఒక్కొక్క సాంకేతిక సమస్యలను అధిగమిస్తామని, ఇప్పటికే ప్రాజెక్టుల డిజైన్లకు సూత్రప్రాయంగా అనుమతులు లభించాయన్నారు. పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణకు సంబంధించిన రూ.996 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. పోలవరం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించి చత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని కచ్చితంగా పోలవరం ఫలాలు రాయలసీమ, ఉత్తరాంధ్రకు అందిస్తామన్నారు.

హంద్రీ-నీవా: హంద్రీ-నీవా ప్రాజెక్టు రాయలసీమకు లైఫ్ లైన్ వంటిదన్నారు. అటువంటి ప్రాజెక్టు గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5 కూడా కేటాయించలేదన్నారు. హంద్రీ-నీవాను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ నెలలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు మొదలుపెడతామన్నారు. డిసెంబర్-జనవరి నెలల్లో హంద్రీ-నీవా పనులు ప్రారంభిస్తామన్నారు.

చింతలపూడి: గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇరిగేషన్ విషయంలో రాష్ట్రం 50 ఏళ్ల అంధకారంలోకి నెట్టివేయడం జరిగిందన్నారు. 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించే బహుళార్థక ప్రాజెక్టు చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ అన్నారు. అటువంటి చింతలపూడిపై గత పాలకులు కుట్రలు చేశారన్నారు. వారి పాలనలోనే చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు రూ.73 కోట్ల పెనాల్టీ విధించారని గుర్తు చేశారు. 3 నెలల్లో అనుమతులు తీసుకోవాలని చెప్పినా, పట్టించుకోకపోవడంతో 3 సంవత్సరాలు ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో చింతలపూడి ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసేశారన్నారు.

వెలిగొండ: ప్రాజెక్టుల విషయంలో గత ఐదేళ్లూ పాలకులు మొద్దు నిద్రపోయారని, అవాస్తవాలు-అసత్యాలు వెల్లడించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి వాస్తవ పరిస్థితిని సమీక్షించడం జరిగిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే గత పాలకులు రూ.3 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి తీసుకొచ్చారన్నారు. 2024 ఎన్నికల సమయంలో రైతులను కూడా దగ్గరకు రానీయకుండా ప్రాజెక్టును అంకితం చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేశారన్నారు. 2026 జూన్ కల్లా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

వాటర్ పాలసీ: తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలకు పెద్దపీట వేసేలా.. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ తాగునీరందించేలా వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఇటీవల వర్షాలు, వరదలు వచ్చినప్పుడు 11 వేల టీఎంసీలు నీళ్లు రాష్ట్రానికి వచ్చినా వాటిలో 954 టీఎంసీలు మాత్రమే వాడుకున్నామని తెలిపారు.



# రమణ గోగుల ఈజ్ బ్యాక్

అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కోసం అతనిని తీసుకొచ్చారు. ఈ సినిమా నుంచి తాజాగా ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేశారు. గోదారి గట్టు మీద రామసిలకవే అంటూ సాగే ఈ పాటని రమణ గోగులతో పాడించారు. భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఇక భాస్కరపట్ల రాసిన ఈ సాంగ్‌ని రమణ గోగుల, మధుప్రియ ఆలపించారు. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య వచ్చే భార్యాభర్తల డ్యూయెట్‌గా ఈ పాట ఉంది. కంప్లీట్ విలేజ్ నేటివిటీ ఉట్టిపడే ఇంట్లో ఈ

రమణ గోగుల సాంగ్స్‌కి తెలుగునాట ప్రత్యేకమైన ఆదరణ ఉంది. ఒకప్పుడు అతని పాటలు యువతని బాగా ఉర్రూతలూగించాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలకి రమణ గోగుల ఎక్కువ మ్యూజిక్ కంపోజ్ చేయడమే కాకుండా పాటలు కూడా పాడారు. అతనికి విశేషమైన క్రేజ్ ఉంది. అయితే రమణ గోగుల మ్యూజిక్ డైరెక్టర్, సింగర్‌గా విరామం తీసుకొని యూఎస్‌లో సెటిల్ అయ్యారు. చాలా కాలంగా అయన సినిమాలకి దూరంగా ఉన్నారు. ఇదిలా ఉంటే మరల విక్టరీ వెంకటేష్, సాంగ్‌ని షూట్ చేశారు. ఈ సాంగ్ తో రమణ గోగుల తిరిగి ఫామ్ లోకి వచ్చే అవకాశం ఉందనిపిస్తోంది. డిఫరెంట్ స్టైల్‌తో చక్కనైన తెలుగు సాహిత్యంతో ఈ పాట ఉండటం విశేషం. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ గా వచ్చిన ఈ పాట కచ్చితంగా ట్రెండింగ్ లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. అనిల్ రావిపూడి ఈ సాంగ్ కోసం ఏరికోరి రమణ గోగులని తీసుకొచ్చి పాడించారు. దానికి తగ్గ ఫలితం కచ్చితంగా వస్తుందని అనుకుంటున్నారు. ఇక క్రైమ్ కామెడీ ఫ్యామిలీ కమర్షియల్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నారు. వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' లాంటి సక్సెస్‌ల తర్వాత హ్యాట్రిక్ మూవీగా ఇది వస్తోంది. ఈ సినిమాని 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకొని వస్తున్నారు. ఈ మూవీలో వెంకటేష్‌కి జోడీగా ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి నటించారు. వెంకటేష్ కామెడీ టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. దానికి తోడు ఈ మూవీ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గానే రాబోతోంది.



## గుండెల్లో సెగలు పుట్టిస్తున్న వేదిక

హాట్ హాట్ ఫోజులతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేస్తోంది వేదిక. వరుస సినిమా ఆఫర్స్‌తో ఈ బ్యూటీఫుల్ జోష్‌లో ఉంది. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో నాలుగైదు చిత్రాలు ఉన్నాయి. తాజాగా ఫొటోషూట్‌లో పరువాలన్నీ ప్రదర్శిస్తూ రెచ్చిపోతుంది. ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టెంప్టింగ్ అందాలతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేస్తోంది హాట్ బ్యూటీ వేదిక తాజాగా బీచ్‌లో బికినీ అందాల షోతో సోకులన్నీ ప్రదర్శింస్తూ చిత్తు చేస్తుంది. హద్దులన్నీ పక్కన పెట్టి ఈ ముద్దుగుమ్మ చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు భారతీయ నటి, మోడల్, ఆమె ప్రధానంగా తమిళం, తెలుగు, కన్నడ మరియు మలయాళ చిత్రాలలో పని చేస్తుంది ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో నాలుగైదు చిత్రాలు ఉన్నాయి. ఈ బ్యూటీ నిత్యం సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. తమిళ చిత్రం మద్రాసితో వేదిక తన నట జీవితాన్ని ప్రారంభించింది. పరదేశి (2013)తో ఆమె విజయం సాధించింది. విజయదశమి మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. వేదిక తన పాత్రలకు పూర్తి న్యాయం చేస్తుంది. సరళమైన, సహజమైన అభినయం ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టింది సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన పిక్స్ షేర్ చేస్తూ అలరిస్తుంది.

# బాలీవుడ్ హీరో రితేష్ దేశ్‌ముఖ్ టైటిల్ రోల్‌లో 'రాజా శివాజీ'





మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జీవితం ఆధారంగా ఇప్పటికే బోలెడన్ని సినిమాలు తెరకెక్కాయి. బాలీవుడ్ హీరో రితేష్ దేశ్ ముఖ్ టైటిల్ రోల్‌లో 'రాజా శివాజీ' అనే టైటిల్ తో ఈ ఏడాదిలోనే ఓ సినిమా ప్రారంభమైంది. రితేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఆయన సతీమణి జెనీలియా నిర్మిస్తోంది. అయితే ఇప్పుడు తాజాగా శివాజీ కథతో మరో కొత్త సినిమా ప్రకటించబడింది. "ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్" అనే పేరుతో ఈ ఎపిక్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా రూపొందుతోంది. 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్' సినిమాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ రిషబ్ శెట్టి టైటిల్ రోల్ ప్లే చేస్తున్నారు. బాలీవుడ్ ఫిలిం మేకర్స్ సందీప్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ నాచ్ టెక్నిషియన్స్, స్టార్ కాస్టింగ్ ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతున్నట్లు తెలుస్తోంది. 2027 రిపబ్లిక్ డే వీక్ లో జనవరి 21న గ్లోబల్ వైడ్‌గా మల్టీ లాంగ్వేజెస్‌లో ఈ సినిమాని విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ లో ఛత్రపతి శివాజీ అవతార్ లో రిషబ్ శెట్టి ఆకట్టుకున్నారు. వీరశివాజీ పాత్రకు ఆయన సరిగ్గా సరిపోయాడని ఈ ఒక్క పోస్టర్ చూసే చెప్పొచ్చు.'మన గౌరవం, భారతదేశపు గ్రేటెస్ట్ వారియర్ కింగ్ – ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క ఎపిక్ సాగాను తెర మీదకు తీసుకొస్తున్నందుకు గర్వంగా ఉంది. ఇది కేవలం సినిమా మాత్రమే కాదు. అన్ని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన, మొఘల్ సామ్రాజ్యం యొక్క శక్తిని సవాలు చేసిన, ఎప్పటికీ మరచిపోలేని వారసత్వాన్ని సృష్టించిన ఒక యోధుని గౌరవించటానికి చేస్తున్న ఒక యుద్ధ నినాదం ఇది. మాగ్నమ్ ఓపస్ యాక్షన్ డ్రామా కోసం సిద్ధంగా ఉండండి. ఎవరికీ తెలియని ఛత్రపతి శివాజీ మహారాజ్ కథని మేము చెప్పబోతున్నాం. ఇంతకముందెన్నడూ చూడని సినిమాటిక్ అనుభవాన్ని అందించబోతున్నాం. హర హర మహాదేవ" అని మేకర్స్ పేర్కొన్నారు. 'కాంతార' సినిమాతో దేశవ్యాప్తంగా సంచలన విజయం సాధించారు కన్నడ స్టార్ రిషబ్ శెట్టి. తన స్వీయ దర్శకత్వంలో కేవలం రూ. 16 కోట్లతో తీసిన ఈ చిత్రం.. బాక్సాఫీస్ దగ్గర ఏకంగా రూ. 400 కోట్లకు పైగా వసూలు చేసి చరిత్ర సృష్టించింది. తెలుగులోనూ ఈ సినిమా సుమారుగా 50 కోట్ల వరకూ వసూళ్లు రాబట్టడం విశేషం. ఈ సినిమానే ఆయనకు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు తెచ్చిపెట్టింది. అయితే 'కాంతారా'తో వచ్చిన క్రేజ్‌ను చాలా జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ, కెరీర్‌ను ప్లాన్ ప్లాన్ చేసుకుంటున్నాడు రిషబ్. క్రేజీ ప్రాజెక్ట్స్‌ను సెట్ చేసుకుంటూ పాన్ ఇండియా వైడ్‌గా మార్కెట్‌ను విస్తరించుకుంటున్నాడు.

## క్రీడా వాయిస్

# ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ..



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆరంభ మ్యాచ్‌లో ఘోర పరాజయం చవిచూసిన ఆస్ట్రేలియాకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే గాయం కారణంగా స్టార్ పేసర్ హేజిల్‌వుడ్ దూరమైన ఆసీస్ జట్టుకు మరో షాక్ తగిలింది. ప్రధాన బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా గాయపడ్డాడు. ప్రాక్టీస్‌లో స్మిత్ చేతి వేలుకు తీవ్రగాయమైంది. రెండో టెస్టు కోసం గులాబీ బంతితో సాధన చేస్తున్న స్మిత్ మంగళవారం గాయపడ్డాడు. మార్నస్ లబుషేన్‌తో కలిసి ప్రాక్టీస్ చేస్తున్న స్మిత్ కుడిచేతికి గాయమైంది. దీంతో వెంటనే స్మిత్ నెట్ సెషన్ సాధన విరమించుకున్నాడు. ఫిజియో దగ్గరకు వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. స్మిత్ గాయం తీవ్రతపై స్పష్టత లేనప్పటికీ.. మరో ప్లేయర్ గాయపడటం ఆస్ట్రేలియాకు తలనొప్పిగా మారింది. పక్కటెముకల గాయంతో హేజిల్‌వుడ్ రెండో టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే. సిరీస్ మొత్తానికి కూడా హేజిల్‌వుడ్ అందుబాటులో ఉండటం అనుమానమే.ఈ పరిస్థితుల్లో స్మిత్ కూడా దూరమైతే ఆస్ట్రేలియాకు తీవ్ర ప్రతికూలతంగా మారుతుంది. కాగా, స్మిత్ గత 23 ఇన్నింగ్స్‌ల నుంచి సెంచరీ సాధించలేకపోతున్నాడు. అడిలైడ్ టెస్టులో తిరిగి సత్తాచాటాలని పట్టుదలతో సాధన చేస్తూ గాయపడ్డాడు. డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో రెండో టెస్టు జరగనుంది. ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. రెండో టెస్టుకు ఎంపికైన ఆస్ట్రేలియా: పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బొలాండ్, అలెక్స్ కేరీ, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖావాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లైయన్, మిచెల్ మార్ష్, నాథన్ మెక్‌స్వీనే, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్, సీన్ అబాట్, బ్రెండన్ డెగాట్.

ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్

నవంబర్ 22-26: తొలి టెస్టు- భారత్ విజయం, డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30), డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50), డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు), జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు).

# టీమిండియాకు గుడ్‌న్యూస్.. అతను తిరిగొచ్చాడు !



టీమిండియాకు గుడ్‌న్యూస్. వ్యక్తిగత కారణాలతో స్వదేశానికి వెళ్లిన భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆస్ట్రేలియాకు తిరిగొచ్చాడు. అడిలైడ్‌లో ఉన్న టీమిండియాతో చేరాడు. తొలి టెస్టులో విజయానంతరం బీసీసీఐ అనుమతితో గంభీర్ భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. రెండో టెస్టుకు తప్పనిసరిగా అందుబాటులో ఉంటానని చెప్పి వెళ్లిన అతను తిరిగొచ్చాడు. ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో రెండో టెస్టు జరగనుంది. ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. కాగా, గంభీర్ గైర్హాజరీలో ఇటీవల ప్రైమ్ మినిష్టర్స్ ఆ× జట్టుతో జరిగిన వార్మప్ మ్యాచ్‌కు, జట్టు సాధనలో అసిస్టెంట్ కోచ్‌లు అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్, ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్ కోచింగ్ బాధ్యతలను చూసుకున్నారు. గంభీర్ రాకతో రెండో టెస్టు తుదిజట్టుపై ప్రణాళికలు మొదలుకానున్నాడు. వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ, గాయంతో శుభ్‌మన్ గిల్ తొలి టెస్టుకు దూరమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యశస్వీ జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ ఆరంభించాడు. ఆస్ట్రేలియా గడ్డపై 200 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసిన తొలి భారత ఓపెనింగ్ జోడీగా జైస్వాల్-రాహుల్ రికార్డు నెలకొల్పారు. గిల్ స్థానంలో వన్‌డౌన్‌లో దేవదత్ పడిక్కల్ ఆడాడు. పెర్త్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై టీమిండియా 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. అయితే రోహిత్-గిల్ రీఎంట్రీతో రాహుల్ స్థానం ఎక్కడా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన వార్మప్ మ్యాచ్‌లో రాహుల్ ఓపెనర్‌గానే వచ్చాడు. మరీ కోచ్ గంభీర్ తుదిజట్టుపై ఏ నిర్ణయం తీసుకుంటాడనేది ఆసక్తికరంగా మారింది. ఆస్ట్రేలియాకు తిరిగొచ్చిన గంభీర్‌కు తుదిజట్టు కూర్పు ఓ పెద్ద తలనొప్పి మారడం ఖాయమే!

# ఏడు సిక్సర్లతో దూబె విధ్వంసం..



గాయం నుంచి కోలుకుని తిరిగొచ్చిన టీమిండియా ఆల్‌రౌండర్ శివమ్ దూబె విధ్వంసం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై తరఫున బరిలోకి దిగిన దూబె సిక్సర్లతో హోరెత్తించాడు. మంగళవారం సర్వీసెస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 36 బంతుల్లో అజేయంగా 71 పరుగులు సాధించాడు. ఏకంగా ఏడు సిక్సర్లు, రెండు ఫోర్లు బాదాడు. ఈ ఆల్‌రౌండర్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.12 కోట్లు వెచ్చించి రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. శివమ్ దూబెతో పాటు సూర్యకుమార్ యాదవ్ కూడా అర్ధశతకంతో చెలరేగాడు. 46 బంతుల్లో 70 పరుగులు చేశాడు. ఏడు ఫోర్లు, నాలుగు బౌండరీలు బాదాడు. వీరిద్దరు విరుచుకుపడటంతో పాటు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో సర్వీసెస్‌పై ముంబై 39 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 192 పరుగులు చేసింది. అయితే ముంబై శుభారంభం దక్కలేదు. 60 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. పృథ్వీ షా మూడు బంతులు ఎదుర్కొని డకౌటయ్యాడు. అజింక్య రహానె (22బీ 18 బంతుల్లో, 3 ఫోర్లు), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (20బీ 14 బంతుల్లో, 4 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ఈ స్థితిలో బాదే బాధ్యతలు అందుకున్న సూర్య-దూబె ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. 66 బంతుల్లో నాలుగో వికెట్‌కు 130 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం ఛేదనకు దిగిన సర్వీసెస్ 19.3 ఓవర్లలో 153 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ మోహిత్ (54బీ 40 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకంతో ఒంటరి పోరాటం చేశాడు.

## ఉపాధ్యాయ ఓటర్‌లకు పోలింగ్‌రోజు ప్రత్యేక సీఎల్

### అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** రంప చోడవరం, చింతూరు డివిజన్ల పరిధి లోని ఉపాధ్యాయ ఓటర్‌లకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ రోజు ప్రత్యేక క్యాజువల్ లీవ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉపాధ్యాయ ఓటర్‌లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు.

## అతను దూరం కావడం ఓ మిస్టరీ !



ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జోస్ హేజిల్‌వుడ్‌పై ఉద్దేశపూర్వకంగా వేటు వేశారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఆరోపించాడు. గాయం కారణం చెప్పి అతన్ని తప్పించారని అన్నాడు. బోర్డర్ గవాస్కర్ సిరీస్ మొత్తానికి కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపాడు. విలేకరుల సమావేశంలో హేజిల్‌వుడ్ బాగానే ఉన్నాడని, కానీ అతను చేసిన వ్యాఖ్యలతోనే వేటు వేసి ఉంటారని అభిప్రాయపడ్డాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టు మూడో రోజు ఆట అనంతరం హేజిల్‌వుడ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆస్ట్రేలియా జట్టులో విభేదాలు ఉన్నాయని కథనాలు వచ్చాయి. ఛేదనలో నాలుగో రోజు ఆస్ట్రేలియా ఎలా ఆడనుందని హేజిల్‌వుడ్‌ను ప్రశ్నించగా.. "ఈ ప్రశ్నను ఒక్క బ్యాటర్‌ను అడగాలి" అని అతను సమాధానమిచ్చాడు. దీనిపై పెద్దఎత్తున చర్చలు సాగాయి.అయితే ఈ వ్యాఖ్యల వల్లే హేజిల్‌వుడ్‌ను తప్పించారని గవాస్కర్ తెలిపాడు. ఆస్ట్రేలియా జట్టులో కలవరం స్పష్టంగా కనిపిస్తోందని అన్నాడు. ఆసీస్ జట్టులో కొందరిపై వేటు వేయాలని మాజీ ఆటగాళ్లు సూచిస్తున్నారని, హేజిల్‌వుడ్ వ్యాఖ్యలతో జట్టులో విభేదాలు ఉన్నాయని పేర్కొంటున్నారని చెప్పాడు. అయితే హేజిల్‌వుడ్ రెండో టెస్టుకు దూరమవ్వడం మిస్టరీగా ఉందని గవాస్కర్ అన్నాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com